# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
17-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 297
పేజీలు : 8

Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam | Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa




## ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం

పెట్రోల్ ట్యాంకర్ పేలి
100 మంది మృతి

వివరాలు 2లో



## దీపావళి కానుక

కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర పెంపు

కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

వివరాలు 2లో..



## మళ్లీ ఆయనకే..

హర్యానా సీఎంగా మరోమారు నాయబ్ సింగ్ సైనీ

గవర్నర్ దత్తాత్రేయను కలిసిన, సైనీ అమిత్ షా

నేడు సైనీ ప్రమాణ స్వీకారానికి బీజేపీ నిర్ణయం

# భారత్-కెనడా మధ్య దౌత్య యుద్ధం



జస్టిన్ ట్రూడో కారణంగా భారత్ - కెనడా మధ్య ఉద్రిక్తతలు

రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు

తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉంది

భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడి

వివరాలు 2లో..

## రెండు దేశాల సంబంధాల్లో పీటముడి



ఉగ్రవాదం ఎగదోస్తున్నందుకే అని గుర్తించండి

పాక్‌కు చురకలు వేసిన విదేశాంగ మంత్రి జయశంకర్

# ఏపీకి పోవాల్సిందే



హైకోర్టులో ఐఏఎస్‌లకు చుక్కెదురు..!

బదిలీ అయిన స్థానంలో రిపోర్టు చేయాలని ఆదేశం

లంచ్‌మోషన్ పిటిషన్ డిస్మిస్ చేసిన ఉన్నత న్యాయస్థానం

సివిల్ సర్వెంట్స్ అయినంత మాత్రనా స్టే ఎలా ఇస్తాం

క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టుకు వస్తారా?

ట్రిబునల్ కాదంటే కోర్టుకు రావడం సరికాదని వాఖ్య

ఏపీకి ఆమ్రపాలి, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, వాణి ప్రసాద్,

రాష్ట్రానికి అనంతరాము, రావత్, హరికిరణ్, సృజన, శివశంకర్

**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** హైకోర్టులో క్యాట్ ఆదేశాలను సవాల్ చేస్తూ ఐఏఎస్ అధికారులు దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. క్యాట్ ఆదేశాలను సవాల్ చేస్తూ ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. అంతేకాదు.. క్యాట్ ఆదేశాలను హైకోర్టు సమర్థించింది. 15రోజుల పాటు ఊరట కల్పించాలన్న ఐఏఎస్‌ల విజ్ఞప్తిని కూడా హైకోర్టు తోసిపుచ్చింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాట్ ఆదేశాల ప్రకారం ముందుగా ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్ట్ చేయాలని, అభ్యంతరాలు, సమస్యలు ఏవైనా ఉంటే తర్వాత వింటామని ఐఏఎస్ అధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. అధికారులు ముందు వెళ్లి రిపోర్ట్ చేయాలని, కేటాయించిన రాష్ట్రాలకు వెళ్లి రిపోర్ట్ చేసిన తర్వాతే విచారణ చేస్తామని హైకోర్టు తెలిపింది. రిపోర్ట్ చేయకుండా ఏమీ చేయలేమని, ప్రజా సేవ కోసమే పనిచేయాల్సిన ఐఏఎస్‌లు ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడికి వెళ్లాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. ట్రిబ్యునల్ కొట్టేస్తే కోర్టులకు రావడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. మీ వాదనలు వింటామని, కానీ ఇలాంటి విషయాల్లో ఇప్పుడు జోక్యం చేసుకోలేమని తెలంగాణ- హైకోర్టు ఐఏఎస్‌లకు స్పష్టం చేసింది. తెలంగాణలో పనిచేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్‌లను తిరిగి ఏపీకి వెళ్లాలని.. మిగతా 2లో...

# అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు?

మీ హయాంలో అక్షరాలా రూ.7 లక్షల కోట్ల అప్పులు

అసెంబ్లీ సాక్షిగా అన్ని వివరాలను ప్రజల ముందు ఉంచిన ప్రభుత్వం

మంత్రి కేటీఆర్ ఆరోపణలకు మంత్రి సీతక్క కౌంటర్



**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** పదేళ్ల పాలనలో లక్షల కోట్ల అప్పులు చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్టుల పేరుతో అందినకాడికి అప్పులు తీసుకున్నారు. ఈ లెక్కలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయటపెట్టింది. అసెంబ్లీ సాక్షిగా అన్ని వివరాలను ప్రజల ముందు మిగతా 2లో...

# ఎంత ఖర్చు చేశారు?

రికార్డు స్థాయిలో ప్రభుత్వం అప్పులు

రేవంత్ తెచ్చిన అప్పు 10 నెలల్లో రూ.80,500కోట్లు

ఇంత అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారు?

ఎవరి జేబుల్లోకి వెళ్లాయి

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్న



**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** రెడ్డి గద్దెనెక్కిన రోజు నుంచి పది నెలల్లో రూ.80,500 కోట్ల అప్పు తెచ్చారని, రికార్డు స్థాయిలో అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. అప్పు చేయడమే తప్పు అన్నోళ్లను ఇప్పుడు దేనితో కొట్టాలని ప్రశ్నించారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కట్టలేదని.. ఎన్నికల హామీలు నెరవేర్చలేదని.. అలాంటప్పుడు అప్పు తెచ్చిన రూ.80వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్ల బిల్లులకు ఆ మొత్తం ధారాదత్తం చేశారా? కమీషన్లకు కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులతో ప్రాజెక్టులు నిర్మించామని, ప్రతి పైసా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేశామన్నారు. తెచ్చిన అప్పులతో దశాబ్దాల కష్టాలు మిగతా 2లో...



## గ్రేటర్ ఎన్నికలే టార్గెట్..

పార్టీ నేతలకు టీపీసీసీ చీఫ్ ఆల్టిమేటం

**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నేతలతో రెండో రోజు సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై క్షుణ్ణంగా చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి, మిగతా 2లో...

# కులగణనను స్వాగతిస్తున్నాం

గత ప్రభుత్వం నుంచే డీఏలు, ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయ్

బీఆర్‌ఎస్ చేసిన అప్పుల వల్ల చెల్లించడంలో లేట్ అవుతుంది

మూసీ ప్రక్షాళన అద్భుత కార్యక్రమం

ఎమ్మెల్సీ కోదండరాం



# రైతుల ఖాతాల్లోకే రుణమాఫీ డబ్బులు

మొదటి పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేస్తాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

జిల్లాలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం : కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**నల్లగొండ, అక్టోబర్ 16(మనం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీని చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్‌బిసి బత్తాయి మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాన్ని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి మిగతా 7లో...

## తెలంగాణలో రిపోర్ట్ చేసిన ఏపీ ఐఏఎస్‌లు

**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** సీఎస్ శాంతి కుమారిని ఏపీ ఐఏఎస్‌లు కలిశారు. డీవోపీటీ ఆదేశాల మేరకు



సీఎస్ను కలిసి సృజన, శివ శంకర్లు జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. కాగా, ఏపీలో పనిచేస్తున్న ఇద్దరు ఐఏఎస్లను మిగతా 2లో...

మనం

Follow : @Manamnews





## మ్యూజిక్ ఈవెంట్‌కి రండి

### రేవంత్, భట్టికి సంగీత దర్శకుడు ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ కలిశారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను దేవిశ్రీప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 19న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న మ్యూజిక్ ఈవెంట్‌కు రావాలని ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంలను ఆహ్వానించారు. ఈ సమావేశంలో దేవీశ్రీ ప్రసాద్ వెంట ప్రముఖ సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేశ్ కూడా ఉన్నారు.

## కులగణనను స్వాగతిస్తున్నం

**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** బీసీ కులగణన పారదర్శకంగా జరిపి, దీని ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం కోరారు. బుధవారం నాంపల్లిలో పార్టీ ఆఫీస్‌లో ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. కులగణనను తాము స్వాగతిస్తున్నామన్నారు. 'బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ పోయిందో. ప్రజల మధ్య సమగ్ర కుటుంబ సర్వే పెట్టలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు స్టార్ట్‌చేసిన స్కీంలు, ప్రాజెక్టులను ఇప్పుడు విమర్శిస్తోంది.. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల హాస్టల్‌ల అద్దెలు చెల్లించడంలో కాస్త జాప్యం అయింది. ఆరోగ్య శ్రీ, స్టూడెంట్స్‌ఫీజుల బకాయిలు, ఉద్యోగుల డీఏలు గత ప్రభుత్వం నుంచే పెండింగ్‌లో ఉన్నాయి. మూసీ ప్రక్షాళన అద్భుతమైన కార్యక్రమం.ఆర్ఓఆర్ బిల్లుపైన అధ్యయనం చేస్తున్నం. నదులు, చెరువుల పునరుద్ధరణ వల్ల కలిగే ప్రయోజనాలు అందరికీ దక్కాలి. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తున్నం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటాం' అని కోదండరాం అన్నారు.

## దీపావళి కానుక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16 (మనం న్యూస్):** మోడీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక ప్రకటనలు చేశారు. ఒకవైపు కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు కానుకగా ఇస్తూనే మరోవైపు రైతులకు కూడా ప్రభుత్వం భారీ దీపావళి కానుకగా ఇచ్చింది. వాస్తవానికి రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని కేంద్రం పెంచింది. ఇందులో గోధుమ పంటకు క్వింటాల్‌కు రూ.150, ఆవాల పంటపై క్వింటాల్‌కు రూ.300 చొప్పున పెంచారు.రైతులకు దీపావళి కానుకగా రావి పంటల ఎంఎస్‌పిని కూడా పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. నివేదిక ప్రకారం.. మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రభుత్వం రబీ పంటలకు కొత్త కనీస మద్దతు ధరని నిర్ణయించింది. ఇందులోభాగంగా గోధుమల ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.150 పెంచి రూ.2,425కి చేరుకుంది. ఇది ఇప్పటివరకు క్వింటాల్‌కు రూ.2,275గా ఉంది. ఆవాలపై ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.300 పెంచి క్వింటాల్‌కు రూ.5,650 నుంచి రూ.5,950కి పెరిగింది. అదేవిధంగా, కందుల ఎంఎస్‌పిని క్వింటాల్‌కు రూ.210 పెంచాలని నిర్ణయించారు. దాని కొత్త ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.5,650గా మారింది. ఇది గతంలో క్వింటాల్‌కు రూ.5440గా ఉంది. ఇది కాకుండా కందులుపై ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.275 పెంచి క్వింటాల్‌కు రూ.6,425 నుంచి రూ.6,700కి పెంచారు. కుసుమ ధర రూ.5,800 నుంచి రూ.140 పెరిగి రూ.5,940కి చేరింది.రైతులకు వారి పంటలకు ప్రభుత్వం హామీ ఇచ్చే కనీస మద్దతు ధర ఎమ్ఎస్పీ అంటారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసే ధర ఇది. పంటల ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల నష్టాల నుంచి రైతులను రక్షించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ .. రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉన్న రైతుల గురించి కూడా ప్రస్తావించారు. రైతుల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉన్నామని, రైతులకు మేలు చేసే అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

## తెలంగాణలో రిపోర్ట్ చేసిన ఏపీ ఐఏఎస్‌లు

మొదటి పేజీతరువాయి...

తెలంగాణకు అటాచ్ చేస్తూ డీవోపీటీ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఏపీకి వెళ్లేందుకు తెలంగాణ ఐపీఎస్లు ససేమిరా అంటున్నారు. క్యాట్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా భంగపాటు తప్పలేదు. తెలంగాణ హైకోర్టు కూడా వెంటనే ఆంధ్రప్రదేశ్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఇలాంటి విషయాల్లో తాము జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. దీంతో అధికారులకు న్యాయస్థానంలోనూ ఊరట లభించలేదు. అన్ని మార్గాలు మూసుకుపోవడంతో విధిలేక ఆంధ్రప్రదేశ్‌లో వారు రిపోర్టు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రిపోర్ట్ చేసేందుకు బుధవారం ఆఖరు తేదీ కావడం గమనార్హం.

# భారత్-కెనడా మధ్య దౌత్య యుద్ధం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16 (మనం న్యూస్):** కెనడా-భారత్ మధ్య ఇటీవలి పరిణామాల తర్వాత, రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు త్వరలో ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు, కెనడా నుంచి ప్రస్తుతం సంబంధాలు ఏ దిశలోనైనా ముందుకు సాగవచ్చనే సంకేతాలు అందాయి. కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో తండ్రి పిరె ఇలియట్ ట్రూడో కూడా గతంలో కెనడా ప్రధానిగా ఖలిస్థాన్ ఉగ్రవాదులకు ఊతమిచ్చారు. 300కు పైగా భారతీయ ప్రయాణికులతో కూడిన కనిష్క విమానాన్ని పేల్చటానికి ఉగ్రవాదులకు పరోక్షంగా దోహదం చేశారు. భారత్‌తో ఘర్షణాత్మక వైఖరి ప్రదర్శించారు. ఇప్పుడు ట్రూడో కూడా అదే బాటలో నడుస్తున్నారు. భారత్‌పై ఆర్థిక ఆంక్షలకు సంబంధించి కెనడా విదేశాంగ మంత్రి మిలోనీ జోలీ మాట్లాడుతూ.. అంతా టేబుల్‌పైనే ఉందని.. అంటే కెనడా తన వైఖరిని భారత్ ముందు తెరిచి పెట్టిందని అన్నారు. మరోవైపు విదేశీ వ్యవహారాల నిపుణుడు రాజీవ్ డోగ్రా స్పందిస్తూ.. "కెనడాతో మా వాణిజ్య సంబంధాలు చాలా పెద్ద భూభాగంలో లేవని, కెనడా ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ, కెనడా ఎగుమతిదారులకు భారతదేశం కంటే ఎక్కువ నష్టం కలిగిస్తుంది.' అని సమాధానమిచ్చారు. ట్రూడో ప్రభుత్వం భారత్‌పై ఎలాంటి ఆర్థిక ఆంక్షలు విధించాలని ప్రయత్నిస్తే, దాని పరిధి జీ7కి చేరుతుందని విదేశీ వ్యవహారాల నిపుణుడు ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ చెబుతున్నప్పటికీ, ప్రధాని మోడీని ఈ బందంలో చేర్చిన విధానం వల్ల అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. సమ్మిట్‌లతో పాటు ఆహ్వానించడం వల్ల కెనడాకు ఏ భాగస్వామ్య దేశం మద్దతు ఉన్నట్లు అనిపించడం లేదు. ఆంక్షలు విధిస్తే అది కెనడా-భారత్ వాణిజ్య సంబంధాలకే పరిమితం అవుతుందని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. తదుపరి వ్యూహంలో భాగంగా కెనడా అక్కడ విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్యను తగ్గించుకోవచ్చని, అయితే ఇప్పటికే సగానికి సగం తగ్గి ఇతర గమ్యస్థానాల వైపు వెళ్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా దౌత్య అధికారుల సంఖ్యను తగ్గించినందున, కెనడాకు పరిమిత సంఖ్యలో వీసాలు జారీ చేయబడతాయనే భయం ఉంది. దీని వల్ల కెనడాలో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థుల విషయంలో భారత్‌కు నష్టం వాటిల్లవచ్చు. కెనడా మంగళవారం వియన్నా సమావేశాన్ని ప్రస్తావించింది. అటువంటి పరిస్థితిలో అంతర్జాతీయ స్థాయిలో సమస్యను లేవనెత్తడానికి ప్రయత్నించవచ్చా అనేది ప్రశ్న. దీనికి సంబంధించి రాజీవ్ డోగ్రా మాట్లాడుతూ.. కెనడా స్వయంగా వియన్నా కన్వెన్షన్ నిబంధనలన్నింటినీ పక్కన పెట్టిందని చెప్పారు. ఎందుకంటే కన్వెన్షన్ ప్రకా.., దౌత్యవేత్తలకు రోగనిరోధక శక్తి ఉంటుంది. వారిని చట్టపరమైన ప్రక్రియలోకి లాగలేరు. అటువంటి పరిస్థితిలో ఈ విషయాన్ని ఏ ప్రాతిపదికన లేవనెత్తవచ్చు? అదే సమయంలో కెనడా ఇప్పటి వరకు ఎలాంటి బాధ్యతారాహిత్యాన్ని ప్రదర్శిస్తోందని, కెనడా కూడా అలాంటి విషయాలను ఆ స్థాయిలో లేవనెత్తే ఆలోచనలో ఉన్నట్లు కనిపించడం లేదని ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ అంటున్నారు. కెనడా ప్రభుత్వం ఈ విషయాన్ని ఫైవ్ ఐస్, జీ-7కి తీసుకువెళుతుందని తెలిపింది. ఈ దిశగా సోమవారం నాడు బ్రిటన్ ప్రధానితో కూడా పీఎం ట్రూడో చర్చించారు. గత ఏడాది కూడా ట్రూడో ఇదే వ్యూహంతో పనిచేసినప్పటికీ ప్రయోజనం లేదని నిపుణులు విశ్వసిస్తున్నప్పటికీ.. వచ్చే ఏడాది కెనడాలో జి-సెవెన్ సమ్మిట్ జరగనుందని, అక్కడికి ప్రత్యేక ఆహ్వానితుడిగా వెళ్లాలని భారత్ నిర్ణయించుకుంటే కెనడా ప్రతిష్టకు మేలు జరుగుతుందని స్వరణ్ సింగ్ అంటున్నారు. ఒక సమూహంగా బ్రిక్స్ యొక్క ప్రతిష్ట నిరంతరం పెరుగుతోందని.. అటువంటి పరిస్థితిలో, సవాళ్లతో చుట్టుముట్టబడిన జీ-7 భారతదేశం వంటి ఆర్థిక శక్తిని అసంతృప్తికి గురిచేయకూడదని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు కెనడా నుంచి అసంబద్ధ ప్రకటనలు వెలువడ్డాయని ప్రత్యేకించి స్వయంగా ప్రధాని నుంచి లాజిక్ లేని ఆరోపణలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కానీ భారత్ మాత్రం నిదానంగా నిశ్శబ్ద యుద్ధం చేస్తోంది. భారత్ గత ఏడాది 41 మంది కెనడా దౌత్యవేత్తలను దేశం విడిచి వెళ్లాలని కోరగా, ఇప్పుడు ఆరుగురిని బహిష్కరించింది. అటువంటి పరిస్థితిలో భారతదేశం యొక్క విధానం చర్యకు ప్రతి చర్య అనే చందంగా సాగుతోంది. కెనడా దూకుడు భాషపై భారత్ మర్యాదపూర్వకంగా స్పందించింది. ఇలాంటి పరిస్థితుల్లో కెనడాకు అంతర్జాతీయ సమాజం మద్దతుగా నిలిచే పరిస్థితి కనిపించడం లేదు. గతసారి కూడా ఈ విషయంలో అమెరికా కెనడాతో కొంతమేరకు చర్చలు జరపగా, ఇతర దేశాలు ఓటు బ్యాంకు రాజకీయాలపై ఏమీ మాట్లాడకుండా దూరంగా ఉన్నాయి.

## మళ్లీ ఆయనకే..

**చండీగఢ్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** హర్యానాలో బీజేపీ ప్రభుత్వం కొలువుతీరనుంది. ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీని రెండోసారి ముఖ్యమంత్రి కొనసాగించేందుకు బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం, ఇందుకు అనుగుణంగా బీజేపీ శాసనసభా పక్షం బుధవారం ఉదయం జరిపిన సమావేశంలో ఆయన పేరును ఏకగ్రీవంగా సభ్యులు ఆమోదించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఆ వెంటనే కేంద్ర పరిశీలకునిగా వెళ్లిన అమిత్‌షా, నయబ్ సింగ్ సైనీ రాజ్‌భవన్‌కు చేరుకుని గవర్నర్ బండారు దత్తాత్రేయను కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. సైనీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు సావిత్రి జిందాల్, దేవేంద్ర కద్యాన్, రాజేష్ డూన్‌లు కూడా గవర్నర్‌ను కలిసిన బీజేపీ ప్రతినిధి బృందంలో ఉన్నారు. దీనికి ముందు, పంచకులలో జరిగిన సమావేశంలో బీజేపీ శాసనసభా పక్ష నేతగా నయబ్ సింగ్ సైనీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్, రాష్ట్ర మాజీ మంత్రి అనిల్ విజ్‌లు సీఎం అభ్యర్థిగా సైనీ పేరును ప్రతిపాదించగా, సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. దీంతో హర్యానా ముఖ్యమంత్రిగా రెండోసారి సైనీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ ఘనవిజయం సాధించింది. 90 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లు గెలుచుకుని మెజారిటీ మార్క్ (46)ను సునాయాసంగా దాటేసింది. కాంగ్రెస్ పార్టీ 37 సీట్లకే పరిమితమైంది.

## ఏపీకి పోవాల్సిందే

మొదటి పేజీతరువాయి...

ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికా రులు తెలంగాణ వెళ్లాలని డీవోపీటీ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. దీంతో తెలం గాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, వాణి ప్రసాద్, ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్ అధికారిని సృజన డీవోపీటీ ఆదేశాలను క్యాట్‌లో సవాల్ చేశారు. సొంత కేడర్ స్టేట్లకు వెళ్లాలన్న డీవోపీటీ ఆదేశాలను రద్దు చేస్తూ.. తమను ప్రస్తుతం పని చేస్తోన్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని వేర్వేరుగా క్యా ట్‌కు విజ్ఞప్తి చేశారు. ఐఏఎస్‌ల పిటిషన్లపై క్యాట్ అక్టోబర్ 15న విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల కేటాయింపుపై డీవోపీ టీకే పూర్తి అధికారులు ఉన్నాయని ఐఏఎస్ అధికారుల తరుపు లాయర్లు వాదనలు వినిపించారు. డీవోపీటీ కూడా క్యాట్ ముందు తమ వాదనలను వినిపించింది. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీవోపీటీ వాదనలతో ఏకీభవించింది. డీవోపీటీ ఆదేశాల ప్రకారం.. ఐఏఎస్ అధికారులు సొంత కేడర్ రాష్ట్రాలకు వెళ్లాలని క్యాట్ తీర్పు వెలువరించింది. అయితే క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ఐఏఎస్‌లకు అక్కడ కూడా చుక్కెదురైంది. ఐఏఎస్‌లు ఏపీలో రిపోర్ట్ చేయడానికి బుధవారం డెడ్‌లైన్ కావడంతో సదరు ఐఏఎస్ అధికారులు తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. ఏపీలో రిపోర్ట్ చేయాల్సిందేనని క్యాట్ జారీ చేసిన ఆదేశాలపై స్టే విధించాలని ఈ ఐఏఎస్‌లు హైకోర్టును ఆశ్రయించారు. ఈ లంచ్ మోషన్ పిటిషన్‌జూపై విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశంలో తాము జోక్యం చేసుకుంటే ముగింపు ఉండదని తెలంగాణ హైకోర్టు అభిప్రాయ పడింది. సివిల్ సర్వెంట్స్ అయినంత మాత్రాన స్టే ఎలా ఇస్తామని హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. ఐఏఎస్‌ల లంచ్ మోషన్ పిటిషన్ పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును హైకోర్టు రిజర్వులో ఉంచింది.

## అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు?

మొదటి పేజీతరువాయి...

ఉంచింది. అధిక అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో కూడా వివరించింది. అయినా కూడా తాము మ్యానేజ్ చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేసింది. అయితే, 10 నెలల కాంగ్రెస్ పాలనలో రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసినట్టు మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇవ్వడంతో రాష్ట్ర అప్పులపై మరోసారి చర్చ జరుగుతోంది.రేవంత్ కుర్చీ ఎక్కిన రోజు నుండి తెచ్చిన మొత్తం అప్పులు 80,500 కోట్లు అని, 10 నెలల్లో ఇదో రికార్డ్ అని విమర్శించారు కేటీఆర్. అప్పు తప్పు అన్నోళ్లని ఇప్పుడు దేనితో కొట్టాలని సెటైర్లు వేశారు."ఎన్నికల హామీలేవీ తీర్చలేదు. ఏ కొత్త సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు. మరి ముఖ్యమంత్రి తెస్తున్న అప్పు ఏమైనట్టు? 80 వేల కోట్ల ధనం ఎవరి జేబులోకి వెళ్లినట్టు? బడా కాంట్రాక్టర్ల బిల్లులకే ధారాదత్తం చేస్తున్నారా? కమిషన్ల కోసం కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా? అప్పు శుద్ధ తప్పు అని ప్రచారంలో ఊదరగొట్టి అవే అప్పుల కోసం ముఖ్యమంత్రి పాకులాడటమేంటి? బీఆర్ఎస్ హయాంలో అప్పులు తీసుకుని ప్రాజెక్టులు కట్టాం. ప్రతి పైసాతో మౌలిక సదుపాయాలు పెంచాం. తీసుకున్న రుణంతో దశాబ్దాల కష్టాలు తీర్చాం" అని అన్నారు కేటీఆర్. కానీ, రేవంత్ రెడ్డి తెస్తున్న అప్పుల అడ్రస్ ఎక్కడుందని ప్రశ్నించారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా వేయకుండా, కొత్త ప్రాజెక్టు కట్టకుండా, నెలలపాటు జీతాలు ఇవ్వకుండా, ఇన్ని వేలకోట్లు ఏమైనట్టు? ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరం, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదం అంటూ విమర్శించారు. అప్పులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు మంత్రి సీతక్క.

"తొమ్మిదన్నరేళ్లలో మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చింది ఎవరు? అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు? మీ హయాంలో అక్షరాలా రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారు. వాటికి కిస్తీలు, వడ్డీల కోసం ప్రతిరోజు టంచన్‌గా రూ.207 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. అంటే ప్రతి నెలా సగటున రూ.6 వేల కోట్ల ప్రజాధనాన్ని మీ అప్పుల కుప్పను కడగడానికే సరిపోతుంది. అప్పుల అప్పారావు లాగా అందిన కాడల్లా అప్పులు చేసి, రాష్ట్రాన్ని తిప్పలు పెట్టి, వడ్డీలతో ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేనితో కొట్టాలి" అంటూ కౌంటర్ ఇచ్చారు సీతక్క. అప్పులు చాలవన్నట్లు వేల కోట్ల బకాయిలను చెల్లించలేదని, చేసిన పనులకు బిల్లులు పెండింగ్‌లో పెట్టారని మండిపడ్డారు. 5 వేలకోట్ల ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఆరోగ్య శ్రీ, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు, సర్పంచుల బకాయిలు, విద్యుత్ సంస్థలకు, ఆర్టీసీకి, గురుకుల భవనాల ఓనర్లకు అద్దె, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిధుల పెండింగ్, ఇలా ప్రతి శాఖలో వందల కోట్ల బకాయిలు పెట్టి ఇప్పుడు బుకాయిస్తే ఏలా అని ప్రశ్నించారు."మీ నిర్వాకంతో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ, ఈ 10 నెలల కాలంలో 18 వేలకోట్ల పంట రుణాలను ప్రజా ప్రభుత్వం మాఫీ చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల వంటింటి భారం దించేందుకు రూ.500 కే గ్యాస్ సిలిండర్, సామాన్యులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ శాం. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు, ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. అయినా మీరు అప్పులు, బకాయిలు, హామీల గురించి నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది" అంటూ మండిపడ్డారు సీతక్క.

## కేటీఆర్ ఇవిగో లెక్కలు..

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.49వేల కోట్లకు పైగా రుణాలు తీసుకోవ డంతో పాటు, రూ.56 వేల కోట్లకు పైగా పాత అప్పులు, వడ్డీలు చెల్లించినట్టు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా? డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్పులు, వ్యయంపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 2023 డిసెంబరు నుంచి 2024 అక్టోబరు 15 వరకు వివరాలు వెల్లడించింది. అక్టోబరు 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు మొత్తం రూ.49,618 కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇదే సమయంలో పాత అప్పులు, వడ్డీల కోసం రూ.56,440 కోట్లు చెల్లించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మూలధన వ్యయం రూ.21,881 కోట్లని డిప్యూటీ సీఎం చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, విద్యుత్, బియ్యం, గ్యాస్ రాయతీలు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, స్కాలర్ షిప్లు, ఆర్టీసీ, కల్యాణలక్ష్మి పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగుల జీతాల చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు.

## సీఈసీకి తప్పిన పెను ప్రమాదం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16 :** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బుధవారం ఆయన మిలాంకు వెళ్తుండగా ఉత్తరాఖండ్ లోని పితోర్ గఢ్ జిల్లాలోని ఓ మారుమూల ప్రాంతమైన రాలంలో ప్రతికూల వాతావరణం కారణంగా అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో హెలికాప్టర్ లో రాజీవ్ కుమార్ తో పాటు ఉత్తరాఖండ్ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ విజయ్ కుమార్ జోగ్దాండే కూడా హెలికాప్టర్లో ఉన్నారు. ఇద్దరు అధికారులతో పాటు పైలట్ క్షేమంగా ఉన్నారని, ఎలాంటి గాయాలు కాలేదని ఉత్తరాఖండ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం

**జిగావా, అక్టోబర్ 16:** మంగళవారం జిగావా రాష్ట్రంలో ని మజియా టౌన్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పెట్రోల్ ట్యాంకర్ పేలి వంద మందికి పైగా మరణించగా.. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో 95 మంది అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. మంటల వేడికి బొగ్గులా మారిపోయారు. ప్రమాదం జరగ్గానే ఎమర్జెన్సీ బృందం అక్కడ సహాయక చర్యలు చేపట్టింది. మంగళవారం రాత్రి 11:30 గంటల సమయంలో ఖాదీజా యూనివర్సిటీ సమీపంలో ఓ పెట్రోల్ ట్యాంకర్ అదుపు తప్పి ట్రక్కును ఢీకొన్నట్లు ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపారు. ఈ ఘటన అనంతరం ట్యాంకర్ నుండి పెట్రోల్ లీక్ అవ్వడంతో.. స్థానికులు దానిని నింపుకునేందుకు పోటీపడ్డారు. ఆ సమయంలోనే ట్యాంకర్ పేలిపోయింది. ఈ ప్రమాదంలో చనిపోయిన వారందరికీ, బుధవారం సామూహిక అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు జిగావా రాష్ట్ర అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. గాయపడిన వారికి రింగిమ్ జనరల్ ఆసుపత్రిలో వైద్యసేవలు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## రెండు దేశాల సంబంధాల్లో పీటముడి

**ఇస్లామాబాద్, అక్టోబర్ 16 :** పాకిస్థాన్‌లో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో మాట్లాడిన భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్.. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎందుకు దెబ్బతిన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. నమ్మకం, సహకారం, స్నేహం లోపిస్తే పొరుగువారు దూరమవుతారని వ్యాఖ్యానించారు. సరిహద్దుల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటు వాద కార్యకలాపాలు ఉంటే.. ఆ రెండు దేశాల మధ్య వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు అవకాశం ఉండదని మంత్రి వ్యాఖ్యానించారు. ఎక్కడా కూడా పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్సీఓ సదస్సులో మన దేశం ప్రకటనను వినిపించాను. కల్లోల ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు తగినవిధంగా ఎస్సీఓ స్పందించాలని అంటూ పలు అంశాలను ప్రస్తావించారు. 2019లో పుల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్ల కాన్వాయ్‌పై ఉగ్రదాడి జరిగింది. నాడు ఆ ఘటనలో 40మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా.. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రతీకారంగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న వైమానిక దాడులు చేపట్టింది. పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహ్మద్ ఉగ్ర స్థావరాలపై తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఉగ్రవాదాన్ని తాము ఎన్నటికీ సహించబోమని ఈ ఘటనతో భారత్.. పాక్ సహా ప్రపంచదేశాలకు గట్టి సందేశమిచ్చింది. ఇక అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్సీవో సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఇచ్చారు. ఈసందర్భంగా జైశంకర్, షెహబాజ్‌లు కరచాలనం చేసుకొని కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఎస్సీవో సదస్సులో భారత బృందానికి జైశంకర్ నేతృత్వం వహిస్తారు. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబరులో అప్పటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్‌లో పర్యటించారు.

## గ్రేటర్ ఎన్నికలే టార్గెట్..

మొదటి పేజీతరువాయి...

సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని, ఈ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలిచేందుకు కృషి చేయాలని పార్టీ నేతలకు మహేష్ కుమార్ గౌడ్ అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, మేయర్ విజయ లక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ-టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, సమీరుల్లా, కార్పొరేషన్ చైర్మన్లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే సమావేశానికి ముందు వరంగల్ కాంగ్రెస్ విభేదాలపై టీపీసీసీ చీఫ్ స్పందించారు. కార్యకర్తల అత్యుత్సాహంతోనే నేతల మధ్య సమస్యలు వచ్చాయని, కొందరు వరంగల్ నేతలు తనని కలిశారని, సమస్యలు పరిష్కరించుకోవాలని వారికి సూచించామని చెప్పారు. పార్టీ అంతర్గత విషయాలను తాము సరి చేసుకుంటామని, అతి త్వరలో సమస్యలన్నీ తీరిపోతాయని పేర్కొన్నారు.

## ఎంత ఖర్చు చేశారు?

మొదటి పేజీతరువాయి...

తీర్చామన్నారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా ఇవ్వకుండా.. ఒక్క ప్రాజెక్టు కట్టకుండా.. నెలల పాటు జీతాలు ఇవ్వకుండా ఇన్ని వేల కోట్లు ఏం చేశారని నిలదీశారు. రాష్ట్రంలో సంపద సృష్టించే ప్రయత్నం చేయకుండా సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ అప్పులు రాష్ట్ర భవిష్యత్ కే పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు.

## స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయూ..

### యువతకు శ్రీధర్ బాబు గుడ్ న్యూస్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16 (మనం న్యూస్):** స్టెరిలైట్ అనే కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయూ కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. దీనివల్ల వందలాది మంది యువతకు శిక్షణ పొందబోతున్నారని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందినవారు టెలికాం ఇండస్ట్రీలో ఉపాధి దక్కించుకోబోతున్నారని చెప్పారు. నైపుణ్యాల కొరవ విషయంలో ఈ ఎంవోయూ తమ ప్రభుత్వం తీసుకున్న మరో ప్రధాన నిర్ణయమని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఫైబర్ కనెక్టివిటీ కోసం రూ.1600 కోట్లు, చివరి మైల్ స్టోన్ వరకు ఫైబర్ కనెక్టివిటీ అందించేలా అటవీ శాఖ నుంచి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి జోతిరాధిత్య సింధియాను కోరినట్లు చెప్పారు. హైదరాబాద్- బెంగళూరు మధ్య ఏఐ కారిడార్ నిర్మించబోతున్నామని, యు వతకు నైపుణ్య శిక్షణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, రాష్ట్ర ఖజానా అంతా వడ్డీలు కట్టడానికే సరిపోతుందని పేర్కొన్నారు.

# రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ ధ్యేయం

- వ్యవసాయ రంగంలో మార్పుల కోసం అనేక సంస్కరణలు
- సన్నధాన్యం రైతుల ప్రోత్సాహనికి క్వింటాలకు రూ. 500 బోనస్
- శివ్వంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి
- జిల్లాలో 211 దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- 10వేల మెటిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా
- సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 2320
- సన్నధాన్యానికి రూ. 500 అదనపు బోనస్
- కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి



- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి, అక్టోబర్ 16 (మనం న్యూస్ ప్రతినిధి):** రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా శివ్వంపేట లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సన్న రకం దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం మొత్తం 211 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కామన్ వెరైటీ ధాన్యానికి క్వింటాలుకు రూ.2300, సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 2320 రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రోత్సహించడం కోసం బోనస్ గా క్వింటాల్ కు 500 రూపాయలు అందజేస్తుందన్నారు. దీంతో రైతులు అధిక దిగుబడును సాధించడానికి ఉత్సాహంగా పంటలు చేస్తారన్నారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు పంపిన దాన్యమును వెంటనే అన్లోడింగ్ చేసేలా అవసరమైన ఆమాలీలను నియమించుకోవాలని మిల్లర్లకు సూచించారు. ట్రాన్స్పోర్ట్ సమస్యలు తలెత్తకుండా అన్ని కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని తేమ చూసే మిషన్ కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని గోనె సంచులు అమల్లో కొరత లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతు సంక్షేమం కోసం రూ. 2 లక్షల రుణమాఫీని ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా అమలు చేసిందన్నారు. రైతు సంక్షేమం కోసం వ్యవసాయ విధానాలలో అనేక మార్పులు తీసుకొచ్చిందన్నారు. రైతులకు మద్దతు ధర అందించడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్మాధురి, జిల్లా సహకార శాఖ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 16 (మనం న్యూస్):** రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వానాకాలం 2024-25 పంట ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమావేశానికి ఆయా శాఖల అధికారులు ఐ .కె.పి.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు,సి.సి.లు ట్యాబ్ ఎంట్రీ అపరేటర్లతో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తిగా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసే అంత వరకు పకడ్బందీగా పర్యవేక్షణ కొనసాగాలించాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మిషన్, ఆన్లైన్లో వివరాలు నమోదు కోసం ట్యాబ్ లు సమకూర్చుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సౌకర్యం,టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలును నిరంతరం పర్యవేక్షించి ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్ కు 2320 రూ.లు,సాధారణ రకం 2300 మద్దతు ధర కు ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.సన్న రకం ధాన్యం కు ప్రతి క్వింటాల్ కు అదనంగా 500 రూ.లు చెల్లించనున్నట్లు తెలిపారు.నాణ్యత ప్రమాణాలను సాకుగా చేసుకొని రైతులకు నష్ట పరిచే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించడం జరగదన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలు 500 రూపాయలు బొనస్ చెల్లిస్తున్నందున ధాన్యం సేకరించి చే విషయంలో జాగ్రతలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారుల పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డి.అర్.డి. ఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,పౌర సరఫరాల సంస్థ డి.ఎం.విక్రమ్,అదనపు పి.డి. జోజప్ప,ట్యాబ్ ఇంచార్జీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల మండలి ఎన్నిక

- అధ్యక్షుడుగా సుంకే మధు



**మహాదేవపూర్, అక్టోబర్ 16 (మనం న్యూస్) :** మానవ హక్కు ల మండలి (ఎన్జిఓ) మండల అధ్యక్షుడుగా సుంకే మధు ఎన్నికైనారు. బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో జాతీయ మానవ హక్కుల మండలి మండల కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. జాతీయ మానవ హక్కుల ఎన్ జి ఓ జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు సూచనల మేరకు మండల కమిటీ ఎన్నికజరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యులు కొరిపెల్లి ప్రశాంత్ తెలిపారు.ఎన్ హెచ్ ఆర్ సి మండల అధ్యక్షునిగా సుంకె మధు,ప్రధాన కార్యదర్శిగా గోగుల నాగేందర్, ఉపాధ్యక్షునిగా మెరుగు నరసింహస్వామి తో పాటు కమిటీ సభ్యులుగా మోతే సాంబయ్య, తూడిచెర్ల దుర్గయ్య, పత్తి మల్లేష్,తాండ్ర వెంకటరమణ, మోటం వెంకటేశ్వర్లు, వెన్నంపల్లి మహేష్, కారెంగుల బాపురావులు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆర్గనైజర్ సెక్రటరీ లింగాల రామయ్య,మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్, ఇమ్మడిశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**మహాదేవపూర్,అక్టోబర్ 16 (మనం న్యూస్) :** మహాదేవపూర్ మండలంలో ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు కుమార్ బుధవారం మండల విద్యాధికారి ఎం ఈ ఓ శంకరయ్య ను కోరారు ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి విద్యావ్యవస్థ పై నెలకొన్న సమస్యల ను ఎం ఈ ఓ దృష్టి కి తీసుకుపోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కు కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పాఠశాలల్లో వాష్ రూమ్ త్రాగటానికి మంచి నీళ్లు లేక విద్యార్థులు తరగతి గదులు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.పాఠశాల బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారించేలా ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి సమస్య లు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని ఎం ఈ ఓ కు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు కుమ్మరి సాగర్ ,ప్రణయ్, రవితేజ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

- బీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే హెచ్చరిక
- రెండేళ్లలో అభివృద్ధి చేసి చూపిస్తా : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, అక్టోబర్ 16(మనం న్యూస్):** అసలైన అభివృద్ధి అంటే ఏమిటో రెండేళ్లలో చేసి చూపిస్తానని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని నస్రుల్లాబాద్ పెద్ద చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 60 వేల చేప పిల్లలను విడుదల చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లకాలంలో ఎన్నడూ లేనంత స్థాయిలో నియోజకవర్గానికి నిధులను తీసుకువస్తున్నామన్నారు. తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవాలని చూస్తే ఇకపై సహించబోమని హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తాను బీఆర్ఎస్ నాయకుల విషయంలో సంయమనం పాటించాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరానని అన్నారు. రెండేళ్ల పాటు పూర్తిగా నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి పెట్టి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు ఇప్పటికే గడచిన 11 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి పథకాలను, నిధులను నియోజకవర్గానికి తీసుకువచ్చానని, ముఖ్యంగా బీఆర్ఎస్ పాలనలో అధ్వాన్నంగా మారిన రోడ్లను అభివృద్ధి చేయడానికి గత పదేళ్ల కాలంలో ఎన్నడూ రానంత ఎక్కువగా నిధులను తీసుకువచ్చామని గుర్తు చేసారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి పనులను ఇకపై సహించబోమని స్పష్టం చేసారు. అభివృద్ధికి అడ్డుపడేవారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఉన్న 386 చిన్నా, పెద్దా చెరువులు, కుంటల్లోకి ఈ ఏడాది 24.72 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం వేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో నస్రుల్లాబాద్, మిడ్జిల్ చెరువులు రెండు పెద్దవి కాగా ఈ ఏడాది వీటిలోకి 90 వేల చేప పిల్లలను వేయడం జరుగుతోందని తెలిపారు. పెద్ద చెరువుల్లో మాత్రం మూడు రకాలైన చేప పిల్లలను వదలడం జరుగుతుందని అన్నారు. వీటిలో ఒక రకం చేపలు నీటి ఉపరితలం పై భాగంలో ఎక్కువగా ఉంటూ సూర్యరశ్మిని గ్రహించి బతుకుతాయని, మరో రకం చేపలు ఎక్కువగా నీటి మధ్యలో ఉంటూ అక్కడ దొరికే మేతపై ఆధారపడి పెరుగుతాయని అన్నారు. ఇంకో రకం చేపలు నీటి అడుగు భాగాన ఉంటూ అక్కడ దొరినే నాచు మొక్కలు తింటూ పెరుగుతాయన్నారు. ఈ విధంగా మూడు రకాలైన చేపలు ఉండటం వల్ల అవి పరస్పరం హాని చేసుకోకుండా చెరువులో వృద్ధి చెందుతాయని వివరించారు. చిన్న చెరువులు, నీటి కుంటల్లో 23.82 లక్షల బంగారుతీగ రకానికి చెందిన చేప పిల్లలను వేయడం జరుగుతోందని చెప్పారు. గ్రామస్తులు ఈ చెరువులు, కుంటల్లోని చేపలను సంరక్షించుకోవాలని కోరారు. నస్రుల్లాబాద్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని, దీనికి ఈ ఏడాది బడ్జెట్లోనే నిధులను తీసుకువస్తామని హామీ ఇచ్చారు. నస్రుల్లాబాద్ చెరువు కట్ట మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామన్నారు. నస్రుల్లాబాద్ కు 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయిందని, దాని నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించేపనిని త్వరగా పూర్తి చేసి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ తంగెళ్ల జ్యోతి, మత్స్యశాఖ సహాయ సంచాలకులు రాధారోహిణి, ఎమ్మార్వో బ్రహ్మం గౌడ్, ఎంపిడిఓ విజయ్ కుమార్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## బిజేపి సభ్యత్వ నమోదును త్వరగా పూర్తి చేయాలి



**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 16, మనం న్యూస్ :** బిజేపి పార్టీ పిలుపు మేరకు సభ్యత్వల నమోదు కార్యక్రమాని త్వరగతిన పూర్తి చేయాలని బిజేపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు గంగిడి మనోహర్రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిజేపి పార్టీ కార్యాలాయంలో మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యాక్రమంలో అయన పాల్గోని మాట్లాడారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బిజేపి పార్టీ సభ్యత్వాల నమోదును కూడా మండలంలోని ఒక్కో బూతులో కనిసం 200మంది సభ్యులుగా వుండాలని, కనిసం ఒక్కో బిజేపి పార్టీ నాయకుడు 100మందిని చేర్పించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు భాస్కర్ నర్సింహ్మాగౌడ్, జిల్లా నాయకులు జక్కర్తి బిక్షం, బిజేపి మండల ఉపాధ్యాక్షులు భాస్కర నర్సింహ్మా, జిల్లా నాయకులు జక్కర్తి బిక్షం, బిజేపి నాయకులు సంపతి సుధాకర్రెడ్డి, ఉష్కాగుల గిరిబాబు, వెంకటేశ్గౌడ్,కోడూరు బీరప్ప, వెలిజాల శ్రీను, బద్దం యాదయ్య, వీరమల్ల జంగయ్య, నర్రి నరసింహ, సుర్వి లింగస్వామి, గూడూరు మంజునాథ్రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలి

**మహాదేవపూర్,అక్టోబర్ 16 (మనం న్యూస్) :** ఉపాధ్యాయువృత్తిని మించిన ఉద్యోగం ప్రపంచం లో లేదని ప్రతి ఉపాధ్యాయులు చిత్త శుద్ధితో పనిచేసి విద్యార్థుల అభివృద్ధి కి పాటుపడాలని మండల విద్యాధికారి డి శంకరయ్య అన్నారు. 2024డిఎస్సి లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్బంగా నూతన ఉపాధ్యాయులకు ఉద్యోగ గుర్తింపు నెంబర్ పత్రాలు అందజేశారు. మారుమూల మండలాలైన మహాదేవపూర్, మహాముత్తారం, కాటారం, మలహార్ పలిమేలా మండలాల్లోని ప్రభుత్వ పాఠశాల ల్లో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు ను ఏర్పాటు చేసినందుకు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తరుపునజోనల్ బాధ్యుడు బొమ్మాన తిరుపతి రెడ్డి జిల్లా విద్యా శాఖ కు



కృతజ్ఞతలు తెలిపారు, సానుకూల దృక్పధం తో పనిచేస్తూ పోతే ఈ వృత్తి ఎంతో ఉన్నతమైందని సీనియర్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి మద్కా మధు లు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉర్దూ హెచ్ ఎం ప్రకాష్ శ్రీనివాస్, వీరేశం సమ్మయ్య,తదితరులు పాల్గోన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన



**జోగిపేట, అక్టోబర్ 16(మనం న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పరిధిలోని పుల్కల్ మండలం పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో 25 ఎకరాల్లో 125 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ లక్ష్యంగా అభివృద్ధి పథకాలు చేపడుతుందని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో జేఎన్టీయూ కళాశాల తదితర సంక్షేమ పథకాలు చేపట్టిందని సింగూరు ప్రాజెక్టు నుండి రైతులకు పంటలు పండించు కోవడం 50వేల ఎకరాల పంటలకు గాను కాలువ నిర్మాణం చేపట్టిందని గత ప్రభుత్వం అధికారులను వచ్చిన పది సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని త్వరలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా సింగూర్ కాలువకు త్వరలో సిమెంట్ లైనింగ్ కార్యక్రమాలు చేపడతామని దానివల్ల రైతులకు ఎంతో లబ్ధి జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఇబ్బందిగా అధ్వాన్నంగా మారిన రోడ్ల స్థితిగతులపై అధికారులు సమీక్ష జరిపి వెంటనే అభివృద్ధి పనులు చేపట్టి వాటిని బాగు చేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు .సెలవు దినాల్లో ప్రజలకు సంతోషంగా గడపడానికి సింగూర్ ప్రాజెక్టును టూరిజం స్పాట్ గా మారుస్తామని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరలో అందోల్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, జోగిపేటలో 150 పడకల వైద్యశాలను ప్రారంభిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జహిరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షట్కర్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని మంత్రి దామోదర రాజనర్సింహ అభివృద్ధికి ఎంతో ప్రోత్సాహాలు ఇస్తున్నారని ప్రజలు వాటిని వినియోగించుకునే అభివృద్ధి లక్ష్యంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, వివిధ శాఖల అధికారులు ,వివిధ మండలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 16 (మనం న్యూస్):** అడ్డాకుల మండలంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బుధవారం పర్యటించారు. మండలంలోని కన్మనూరు గ్రామం లోసబ్ సెంటర్ మంజూరు చేసిన స్థలం పరిశీలించి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు. విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బాగా బోధించాలని సూచించారు. ఇంగ్లీష్, హిందీ సబ్జెక్ట్లపై ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు బోధించాలని అన్నారు.అంగన్ వాడి కేంద్రం ను తనిఖీ చేసి పిల్లలకు మంచి పోషకాహారం అందించాలని అన్నారు. అనంతరం అడ్డా కుల మండలం ఎం.పి.డి. ఓ కార్యాలయం ను సందర్శించారు. ఎల్.అర్.ఎస్. దరఖాస్తులు ప్రక్రియ పరిశీలన పై సమీక్షించారు.మండలం లోని అర్. ఐ.,ఇరిగేషన్ ఏ.ఈ.,పంచాయతీ కార్యదర్శిలు దరఖాస్తులు త్వరగా పరిశీలన చేసి పూర్తి చేయాలని ఆదేశించారు.తర్వాత పి.హెచ్.సి. ని తనిఖీ చేశారు.పి.హెచ్.సి.లో డాక్టర్ లు,వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మంచి వైద్య సేవలు అందించాలని, స్టాఫ్ నర్స్ రాత్రి సమయంలో కూడా అందుబాటు లో విధుల్లో ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ మదన్ మోహన్ గౌడ్,ఎం.పి.డి. శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**రేగొండ,అక్టోబర్ 16(మనం న్యూస్) :** మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు రాయంచు సమ్మయ్య పరమపదించగా ఆయన పార్థివ దేహానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడు నుతుల నిశిధర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మృతదేహం పై పార్టీ జెండా కప్పి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మయ్య భారతీయ జనతా పార్టీ కోసం ఆర్ఎస్ఎస్ సంఘం నుంచి భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని తన కుమారుడు ప్రస్తుతం ములుగు జిల్లా బీజేవైఎం అధ్యక్షునిగా పని చేస్తున్నారని తన కుమారుడు తన అడుగుజాడల్లో నడవడం చాలా సంతోషకరమైన విషయం అని ఎక్కడవున్నా సమ్మయ్య ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు, ఆయన వెంట. ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాజీ ఉమ్మడి రేగొండ మండల ఎంపీపీ బొమ్మ సమ్మయ్య , బొ బ్బల తిరుపతిరెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు సయ్యద్ గౌలిఫ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు బీజేవైఎం జిల్లా నాయకుడు మాత శంకర్ గా రు ములుగు జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు డిగ్రీ అర్హత గలవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి



**మెట్‌పల్లి, అక్టోబర్ 16 (మనం న్యూస్ ):** ఎమ్మెల్సీ ఎన్నికల లో ఓటు వేసేందుకు డిగ్రీ 2021 సంవత్సరం వరకు పూర్తి చేసి అర్హ త ఉన్న వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వడి నరసింగరావు బుధవారం ఒక ప్రక టన లో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో డిగ్రీ అర్హత కలిగిన ఓటర్లు ఎన్నిక లలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల సెప్టెంబర్ 30 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపా రు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీల కాలపరిమితి 2025 మా ర్చి 29 నాటితో ముగియనుందని, ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న ఎ మ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఎలక్షన్ కమిషన్ అర్హత కలిగిన ఓటర్లకు పేర్ల నమోదు కోసం ఇటీవల అవకాశం కల్పి ంచిందన్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారం భమైందని,ఆన్ లైన్ లో దరఖాస్తులను కూడా స్వీకరిస్తున్నా రన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం



**చొప్పదండి, అక్టోబర్ 16 (మనం న్యూస్):** మండలంలోని కాట్నపల్లి, గుమ్లాపూర్ గ్రామాల్లోని గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంఅడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి ప్రారంభించారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడంతోపాటు, ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు.. రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతంతో పాటు, తాలు లేకుండా తీసుకువచ్చి మొదటి రకం ధరను పొందేలా చూసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ధోరనిలో ఉంటుందని, కొనుగోలు చేసిన వారం రోజుల్లోపే ధాన్యం డబ్బులను రైతు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సంప్రదింపులు



**వేములవాడ, అక్టోబర్ 16 (మనం న్యూస్):** వేములవాడ పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.రాజేశ్వర్ ఆధ్వర్యంలో వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రతినిధులతో బుధవారం నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై, వివిధ పార్టీ నాయకులతో సంప్రదింపులు జరిపారు. ఈ సందర్భంగా అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా ఎస్ఎస్ఆర్ 2025 ఓటర్ జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ తేదీని ఈ నెల29 న చేయబడుతుందని అలాగే పోలింగ్ కేంద్రాల లొకేషన్ లో మార్పు, కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మెదక్ ,నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గానికి శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల కోసం ఓటర్ నమోదు ప్రక్రియ వచ్చేనెల నవంబర్ నాటికి డిగ్రీ చదివి మూడు సమస్యలు పూర్తి చేసినవారు ఫామ్ 18 ద్వారా, ఉపాధ్యాయులు ఫామ్ 19 ద్వారా ఓటర్ నమోదుకై వచ్చే నెల నవంబర్ 6 వరకు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, టిడిపి పార్టీలకు చెందిన నిత్యానంద రావు, పొలాస నరేందర్, బి.కృష్ణ, రామస్వామి గౌడ్, వేములవాడ తాసిల్దార్ ఎస్ మహేష్ కుమార్, ఎలక్షన్ నయాబ్ తాసిల్దార్ శ్రావణ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించాలి



**రామడుగు, అక్టోబర్ 16(మనం న్యూస్):** రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం రామడుగు మండలం వెదిర రైతువేదిక వద్ద, గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, టి సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2320, బి గ్రేడ్ ధాన్యానికి 2300 అందించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ పంటను దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల లోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డీఆర్డీఓ శ్రీధర్, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# నగరంలో సిడిఎంఏ అధికారి పర్యటన

- ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్, కౌన్సిల్ హాల్, డబుల్ బెడ్ రూమ్‌ల పరిశీలన
- వివిధ అభివృద్ధి పనులపై ఆరా
- మున్సిపల్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని సూచన..
- పలు కార్పొరేషన్ విభాగాల అధికారులతో సమీక్ష





**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 16 (మనం న్యూస్):** కరీంనగర్ నగరంలో బుధవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వీ. పి గౌతమ్ పర్యటించారు. కరీంనగర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ తో కలిసి పలు విభాగాలను సందర్శించారు. స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను తనిఖీ చేసి పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరు, నగరంలోని ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ఫుటేజీ లొకేషన్స్ తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకొని కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్వాహణ పై పలు సలహాలు సూచనలు చేశారు. నగరపాలక సంస్థ లో నూతంగా నిర్మాణం చేసిన కౌన్సిల్ హాల్ ను పరిశీలించారు. అంతే కాకుండా నగరంలోని పలు బస్టాండ్, గీతాభవన్ తదితర హైలాండ్ జంక్షన్లను సందర్శించారు. వాహనాల క్రమబద్దీకరణ కోసం స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను తనిఖీ చేశారు. అలాగే పద్మానగర్ సమీపంలోని రాజీవ్ గృహాలు, డబుల్ బెడ్ రూంలను తనిఖీ చేసి పరిశీలించారు. ఎన్టీఆర్ బైపాస్ సమీపంలో గల నగరపాలక సంస్థ డంపు యార్డును సందర్శించారు. బయోమైనింగ్ ప్రక్రియ వేగవంతం పై ఏజెన్సీ కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, సానిటేషన్, ఎన్విరాన్మెంటల్, మెప్మా విభాగాల ఉన్నతాధికారులు, పలు సెక్షన్ల సూపరింటెండెంట్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నగరపాలక సంస్థ కు వచ్చిన ఎల్ఆర్ఎస్ ( ఖాళీ స్థలాల క్రమబద్దీకరణ) దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఎఫ్ టీఎల్, బఫర్ జోన్స్, ప్రభుత్వ స్థలలకు సంబంధించిన దరఖాస్తు ఏమైనా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిగణలోకి తీస్కోని పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్పొరేషన్కు ఆదాయ వనరులను పెంచాలని సూచించారు. 44 కోట్ల 58 లక్షల డిమాండ్ ప్రకారం 100 శాతం ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలని ఆదేశించారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రాపర్టీ టాక్స్, కమర్షియల్ భవనాల ప్రాపర్టీ టాక్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి స్థాయిలో పన్నులు వసూలు చేయాలని కోరారు. అంతే కాకుండా నల్లా కనెక్షన్ల ప్రకారం పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని కోరారు. బిల్ కలెక్టర్ వారిగా ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేసి ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా వంద శాతం పన్నులు వసులు చేసి నగరపాలక సంస్థ అభివృద్ధి కి అధికారులు కృషి చేయాలన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నగరంలో మహిళ శక్తి క్యాంటీన్ లు, స్విచ్చింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణి, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్,ఎస్ ఈ రాజ్ కుమార్ పలు సెక్షన్ల అధికారులు పాల్గొన్నాం

# రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి



- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 16 (మనం న్యూస్):** రైతులు నాణ్యమైన, ఆరబెట్టిన వరి ధాన్యాన్ని వరి కోనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. బుదవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం, అవునూరు, ఎల్లారెడ్డిపేట మండలం పదిర, వెంకటాపూర్ గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కోనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా వ్యాప్తంగా 258 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు.రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు,ఏ.గ్రేడ్ ధాన్యానికి రూ. 2320/- కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2300/- ధర ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. అలాగే రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు వారి వెంట పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకురావాలని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు లో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవకతవకలు పాల్పడిన వారిపై తగు కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ.శేషాద్రి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ ,సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, రజిత, తాశీల్దార్ సురేష్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు , సెంటర్ నిర్వాహకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలను రాజుగా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది



**వేములవాడ, అక్టోబర్ 16 (మనం న్యూస్):** రైతన్నలను రాజుగా చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవన ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై,టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, సీఎంరేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతన్నలను రాజులుగా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం గా పనిచేస్తుందని ఆయన తెలిపారు,రైతులకు సహకార సంఘాల ద్వారా లబ్ధి చేకూర్చడానికి వాణిజ్య బ్యాంకులతో సమానంగా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటు అందిస్తున్నాయని ఆయన వెల్లడించారు.సహకార బ్యాంకుల ద్వారా గ్రామాల్లో ఉపాధి మార్గాలను ముందుకు తీసుకపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.బ్యాంక్ చైర్మన్ లు అంకిత భావం తో పని చేయడం వల్లే సహకార బ్యాంక్ లు ఈ స్థాయికి ఎదిగాయని అభినందించారు. వాణిజ్య బ్యాంక్ లతో ధీటుగా పోటీ పడి సహకార బ్యాంక్ లు ముందుకు వస్తున్నాయి, రైతులకు స్వల్పకాలిక ,దీర్ఘకాలిక రుణాలు ఇస్తూ బాసటగా ఉంటున్నారు. ముంపు గ్రామాల్లో ఉపాధి మార్గాలకు ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది,ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి అధికారులతో పలు సమావేశలు ఏర్పాటు చేసి పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు.గతంలో ముంపు గ్రామాల్లో బస చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహన ఉంది,త్వరలోనే వాటికి పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, బ్యాంకు సిబ్బంది, రైతులు, గ్రామస్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులకు 10 లక్షల ఆమోదం



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 16(మనం న్యూస్):** బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులకు 10 లక్షల రూపాయలు ఖర్చు చేయుటకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోయిని ఎల్లేష్ అధ్యక్షతన బుధవారం నాడు కార్యాలయం నందు సాధారణ సమావేశం పాలకవర్గ సభ్యుల సమక్షంలో ఏర్పాటు చేశారు సమావేశం లో పలు తీర్మాణాలు చేశారు.నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ బోయినపల్లి పాలకవర్గం ఏర్పాటు కు సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ముఖ్యమంత్రి,ఏ.రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవా దములు తెలిపారు.కార్యాలయపు మెయింటెనెన్స్ కింద రూపాయలు 10 లక్షలు వివిధ అభివృద్ధి పనులు చేయుటకు,మార్కెట్ యార్డ్ నందు వివిధ అభివృద్ధి పనులు -కూలిన కాంపౌండ్ వాల్ నిర్మించుట గోదాం రిపేర్లు కు సంబంధించి పాలకవర్గ సభ్యులతో చర్చించడం జరిగినది. మార్కెట్ యార్డ్ కు ధాన్యం తీసుకువచ్చే రైతులకు అన్ని సకాల సౌకర్యాలు కల్పించుటకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పరికరాలు వెంటనే ఇచ్చుటకు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ , వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ బాబు, గుడి రాజశేఖర్ రెడ్డి, బాలాగోని వెంకటేష్, మెరుపుల మహేష్, గంగిపెల్లి లచయ్య, నీరటి ప్రదీప్ కుమార్,కళ్లపెల్లి సతీష్ , అద్దంకి రమేష్ , రోమల అజయ్, మార్కెట్ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్




**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 16(మనం న్యూస్):** రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని బుధవారం ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల కమిటీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని జీతాలు చెల్లించలేమని, కళాశాలల బంద్ కు పిలుపునిచ్చారని అన్నారు. ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ, పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని తెలిపారు, అంతేకాకుండా విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వల్లే విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, నాయకులు సాత్విక్, రాహుల్ ,సాయి భరత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**జగిత్యాల టౌన్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డిగ్రీ మరియు పీజీ కళాశాలల యజమాన్య సంఘం పిలుపు మేరకు జగిత్యాల జిల్లాలోని అన్ని డిగ్రీ మరియు పీజీ కళాశాల యజ మాన్య సిబ్బంది బకాయి స్కాలర్షిప్ల విడుదల కోసం భారీ ర్యాలీని ఎస్ఎస్వి డిగ్రీ మరియు పీజీ కళాశాల నుండి ప్రారంభించి పాత బస్టాండ్, తహసిల్ చౌరస్తా మరియు కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యా లీగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించి తమ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల రాజేందర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రవేటు విద్యా సంస్థలకు బకాయి ఉ న్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయడం లేదన్నారు. కళాశాల నిర్వహణ యజమాన్యాలకు కష్టతరంగా మారుతుందని అన్నారు. ప్రైవే ట్ విద్యా సంస్థలలో పని చేస్తున్న అ ధ్యాపకుల జీతభత్యాలను కూడా యజమాన్య సంస్థలు చెల్లించే పరిస్థితి లేదని వెంటనే ఫీజు బకాయిలను ప్రై వేటు కళాశాలల నిర్వహణకు మరి యు సిబ్బందికి చేయూతనిచ్చే ఆదు కోవాలని కోరారు. విద్యారంగా అభి వృద్ధికి తోడ్పడాలని తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఉన్నతమైన విద్యను అందించే దిశగా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ కళాశాలల అధ్యక్షుడు శ్రీ పద నరేష్, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో నూతన గనులు ప్రారంభించాలి



**రామకృష్ణాపూర్,అక్టోబర్ 16 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత సింగరేణిలో కొత్త గనులు వచ్చి యువతకు ఉద్యోగాలు వస్తయనుకుంటే గత ప్రభుత్వంలో సింగరేణి విధ్వంసం మొదలైందని మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ జే శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణలో గడచిన పదేండ్లలో ఒక్క నూతన గనిని ప్రారంభించకుండ దాదాపు పది గనులను మూసివేయడం శోచనీయం అని తెలిపారు. గడిచిన పది సంవత్సరాలలో 65 వేల మంది సింగరేణి కార్మికులను 40వేలకు కుదించడమే అభివృద్ధా అని ప్రశ్నించారు.సరైన ప్రణాళిక లేక ఆర్కే ఓసి మూసివేయడం జరుగుతుందని. మందమర్రి ఏరియా మనుగడకు ఆర్కేఓసి ,కేకే 6,శ్రావణపల్లి ఓసిలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దిసుదర్శన్, చొప్పరిరామస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గన్నారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలి

- పత్తికి మద్దతు ధర గుజరాత్ తరహా తెలంగాణలో ఇవ్వాలి
- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (మనం న్యూస్):** సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని, గుజరాత్ లో క్వింటాలుకు ఇస్తున్న మద్దతు ధరతెలంగాణ రైతులకు ఇవ్వాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్‌లో ఉన్న పత్తి ధర తెలంగాణ రైతుల పత్తికి ఇవ్వాలని,తెలంగాణ నుండి ఉన్న కేంద్రమంత్రులుఇద్దరూఈ విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఇంకా ఎందుకు తెరవలేదని..? వానలమూలంగా పత్తిని స్టాక్ పెట్టుకోలేక తెలంగాణ రైతులు సతమతం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల చేతుల్లోకి రైతులనునెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, దిక్కులేని పరిస్థితులలో రైతులు మద్దతుధరక్వింటాలుపత్తికి రూ.7521 కి బదులు రూ.5500కు అమ్ముకుంటున్నారని గుర్తు చేశారు. గుజరాత్ రాష్ట్రంలో క్వింటాలు పత్తి రూ.8257కుకొంటున్నారని, గుజరాత్ పత్తికి రూ.8257 ఎందుకు ? తెలంగాణ రైతులకు రూ.7521 ఎందుకని ఆయన ప్రశ్నించారు. గుజరాత్ రైతులే దేశభక్తులా? తెలంగాణ రైతులు దేశ అభ్యున్నతికికృషిచేయడం లేదా అని అన్నారు.



### రాష్ట్రానికి ఉన్న ఇద్దరు కేంద్రమంత్రులుఎన్నడైనా రైతులసమస్యల మీదదృష్టిపెట్టారా..

కేసీఆర్ మీద విమర్శలు చేయడం తప్ప మీరు ఇంత వరకు ఏం చేశారని విమర్శించారు. ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే గుజరాత్ లో ఉన్న పత్తి ధర తెలంగాణకుఅందేలాకృషిచేయాలని, వెంటనే సీసీఐ కొనుగోలు కేంద్రాలు తెరిపించాలని,మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే పండబెట్టి తొక్కుతా దగ్గరుండి పనిచేయిస్తాఅంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది ఆధారపడ్డ వ్యవసాయ రంగం పట్ల బాధ్యత లేదా అన్నారు. రైతుబంధు జాడలేదని, క్వింటాలుకు రూ.500 వడ్ల బోనస్ ఊసులేదని, పండిన ధాన్యానికిబోనస్ కోసం వడ్లనాణ్యత పేరుతో ఆంక్షలు విధిస్తున్నారని చెప్పారు. ఒక్కనాడైనా తెలంగాణ రైతులప్రయోజనాల కోసం సీఎం, వ్యవసాయ శాఖా మంత్రి డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. లాంగ్ స్టేబుల్ పేరుతో గుజరాత్ పత్తి నాణ్యత అంటున్నారు తెలంగాణ పత్తి కన్నా గుజరాత్ పత్తి నాణ్యమైనది కాదని సీసీఐ పేర్కొన్నదన్నారు.

### పేదల ఇండ్లు కూల్చడమే ఈ ప్రభుత్వానికి మొదటిప్రాధాన్యతనా..?

ప్రభుత్వాన్ని నడపడానికి అప్పులు తెస్తున్నాం అని చెబుతూ .. రూ. లక్షన్నర కోట్లతోమూసీని ప్రక్షాళన చేస్తాం అని చెప్పడం దేనికి సంకేతమని అన్నారు. ప్రభుత్వమేపేదల ఇండ్లను కూలగొడుతూనేరపూరిత చర్యలకు దిగడం సమంజసమేనా? నాలుగేళ్ల పిల్లలు కూడా తమ పుస్తకాలు తీసుకుంటాం అని కోరితే రాతిగుండెలు కూడా కరుగుతాయని, కానీ ఈ ప్రభుత్వం మాత్రం కరగడం లేదని అన్నారు. ప్రజల ఇండ్లు కూల్చడం విప్లవచర్యనా? రేవంత్ ను విప్లవకారుడుగాపోల్చడం అవివేకమని అన్నారు. విధ్వంసపాలకుడుగారేవంత్ చరిత్రలో నిలబడతాడని,కేసీఆర్ ప్రభుత్వం మీద తొమ్మిదిన్నరేళ్లలోఒంటికాలితో లేచినమేధావులు ఇప్పుడెందుకు నోరుమూసుకున్నారని ఇందుకు సిగ్గుతో తలవంచుకోవాలని అన్నారు. ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతుంటేవారు ఎక్కడు ఉన్నారని,బీఆర్ఎస్ పార్టీ హయాంలో ప్రభుత్వ మద్దతు ధరకు మించి ప్రైవేటులో పత్తిని రైతులు అమ్ముకున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం 44 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని, బీఆర్ఎస్ హయాంలోరైతులను ప్రోత్సహించి 60 లక్షల పైచిలుకు ఎకరాలకు పత్తి సాగును తీసుకెళ్లామని, పత్తి విస్తీర్ణం పెంపునకు తెలంగాణ ఏర్పాటు తర్వాత తీవ్రంగాకృషి చేశామన్నారు. తెలంగాణ పత్తి నాణ్యతతో సీసీఐ ఖ్యాతి పెరిగిందని, సీసీఐకి వచ్చిన అధిక లాభాలు తెలంగాణ పత్తి నాణ్యత మూలంగానేలభించాయని సాక్షాత్తూసీసీఐ అధినేత గతంలో చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేషన్ చైర్మన్ రజనీ సాయిచంద్, బీఆర్ఎస్ నేత కురువ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివుని పెల్లి పిపిసి సెంటర్ దివ్య జ్యోతి గ్రామ సంఘం కొనుగోలు సెంటర్‌ను బుధవారం జన గామ జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, ఘనపూర్ మా ర్కెట్ చైర్ పర్సన్ లావణ్య సిరిసిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా ఈ సెంటర్లో ఉంటున్నాయని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కళ్ళం మరియు బస్తాలు పరదాలు వర్షం పడినా కూడా ఎటువంటి ఇబ్బందులు పడకుండా అందరికీ అందే విధంగా ప్లాన్ రూపొందించుకోవాలని ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి ఇబ్బందులు పడవద్దు అని దొడ్డు రకం సన్న రకం వడ్లను వేరువేరుగా కొని రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయ శ్రీ, వైస్ చైర్మన్ ఐలయ్య, వసంత, సమ్మక్క, రజిని, ఏఈఓ మహేశ్వరి, కడారి కుమారస్వామి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ స్టేషన్ ఘనపూర్ లత, శంకర్,రాజు, డైరెక్టర్లు రామ్ రెడ్డి, కుమారస్వామి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వసంత్, డాక్టర్ సుధాకర్‌లతోపాటు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, రైతులు సంఘ సభ్యురాలు పాల్గొన్నారు.

## కులవృత్తుల వారికి మొండి చేయి



**నర్మెట, అక్టోబర్ 16 (మనం న్యూస్):** కులవృత్తుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తే రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని వర్గాల ప్రజలను నిండా ముంచి కులవృత్తుల వారికి మొండి చేయి చూపించిందని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మకూరు మల్లన్నగంటి రిజర్వాయర్లలో బుధవారం ఉచిత చేప పిల్లలను వదిలిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ రైతులకు కులవృత్తుల వారికి బడుగు బలహీన వర్గాల వారికి పలు సంక్షేమ పథ కాలను అమలు చేయగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ రైతుల పంటలు కోతకు వచ్చిన రైతుబంధును నేటికీ వారి ఖాతాల్లో జమ చేయలేదని రెండు లక్షల రుణమాఫీని తుంగలో తొక్కాడని అన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ ని నిలిపివేసి తెలంగాణ ఆడపడుచులను అగౌరవపరచడమే కాక చేనేత కార్మికులను పస్తులపాలు చేశాడని తెలిపారు చేప పిల్లలను సగానికి సగం తగ్గించి మత్స్యకారు రేకుల వృద్ధిని నిలిపివేశాడన్నారు. గతంలో మత్స్య కార్మికులు అందించిన చేప పిల్లలకు నేటికీ బిలులు చేరలేదని ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కారును ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రానా ప్రతాప్, నీల రాజు,గద్దల నరసింహారావు,నీరటిసుధాకర్, ఇట్టబోయిన రమేష్, కందుకూరి ప్రభాకర్, వడపల్లి రాజు,మిడిదొడ్డి మల్లయ్య,కట్ల సదానందంతది తరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీలను నియమించాలి



**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనంన్యూస్):** జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ హనుమంతరావును కలసి వినతి పత్రం అందజేశారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు చాప రవీందర్లు మాట్లాడుతూ దాడుల నివారణ కోసం రాష్ట్ర స్థాయితో పాటు అన్ని జిల్లాలలో కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 239ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

## కొలువుదీరిన కొత్త పంతుల్లు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, అక్టోబర్ 16, (మనం న్యూస్) :**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలకే మొట్టమొదటిసారి డీఎస్సీ 2024 లో 11,062 ఉపాధ్యాయ ఎస్ జిటి స్కూల్ అసిస్టెంట్ మరియు సంబంధిత పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా 2 లక్షల 45 వేల మంది అప్లై చేసు కున్నారు. ప్రభుత్వం వెనువెంటనే జులై 18 నుండి ఆగస్టు 05 వరకు పరీక్షలు నిర్వహించి 56 రోజులోనే సెప్టెంబర్ 30 న ఫలితాలు వెల్లడించి రికార్డు సృష్టించింది.ఈనెల 11వ తేదీ న హైదరాబాదులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రవ్యా ప్తంగా ఎంపికైన అభ్యర్థులు వచ్చి నియామక పత్రాలు అందు కున్నారు, మంగళవారం అన్ని జిల్లా కలెక్టరేట్లలో పోస్టింగ్ కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగులు ఇచ్చారు. బుధవారం అందరూ వారికి కేటాయించిన బడులలోకి వెళ్లి రిపోర్ట్ చేసి విద్యార్థులకు పాఠాలు చెప్పడం ప్రారంభించారు. గత పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒకేఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ విడు దల చేసి 7857 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయడం గమనా ర్హం. రాష్ట్రంలో అనేకమంది ఉపాధ్యాయ పోస్టుల కోసం దశాబ్ద కాలంగా ఎదురుచూస్తూ చాలామంది వారి వయస్సు 46 సంవత్సరాలు దాటిపోయి బాధపడుతుండడం, కాంగ్రెస్ ప్రభు త్వం నిర్వహించిన ఈ సంవత్సరం డీఎస్సీ ద్వారా పదివేల కుటుంబాల్లో దసరా పండుగ వేళ వెలుగులు నింపాయి అని చె ప్పవచ్చు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరగా పరిశీలించాలి



**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 16(మనం న్యూస్):** ఎల్.అర్.ఎస్.దరఖాస్తులు పరిశీలన త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ఎం.పి. ఓ .లు,ఇరిగేషన్ ఏ. ఈ.లు,అర్. ఐ.లు,పంచాయతీ కార్యదర్శులు,వార్డ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ మాట్లా డుతూ అధికారులు దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు క్షేత్రస్థాయిలో వారికి వస్తున్న సందేహాలను నివృత్తి చేశారు .వివిధ శాఖల అధికారులు సమన్వయంతో దరఖాస్తులను సత్వరం పూర్తిచేయాలని తెలిపారు. అధికారులు వారి స్థాయిలో పెండెన్సీ తగ్గించుకోవాలని ఆదేశించారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు దరఖాస్తుల లో కోర్టు కేసులు, అసైన్మెంట్ నాలా తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,స్పెషల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, డి.పి. ఓ పార్థసారథి, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# పార్టీ ద్రోహి కడియం శ్రీహరి

- దమ్ముంటే ఇప్పటికైనా రాజీనామా చేయ్
- అభివృద్ధిని అడ్డుకుంది కడియం శ్రీహరి
- బాబు పాలనలో ఏమి చేశావు
- తీవ్రంగా విమర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో ప్రజలకు ద్రోహం చేశాడు బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశాడని, అభివృద్ధిని అడ్డుకున్నాడని, కారు గుర్తుతో గెలిచి రేవంత్ రెడ్డి వంచన చేరాడు సిగ్గు లేకుండా నియోజకవర్గంలో తిరుగుతున్నాడని ఇప్పటికైనా రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలలో గెలువు అంటూ స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్రంగా విమర్శించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కడియం శ్రీహరికి అనేక అవకాశాలు కల్పించాడన్నారు. ఎమ్మెల్సీగా చేసి ఉపముఖ్యమంత్రి పదవి అందించాడు కానీ కడియం శ్రీహరి మోసం చేసి కారు గుర్తుతో గెలిచిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంచన చేరాడని తీవ్రంగా విమర్శించారు. కడియం శ్రీహరి ఈ నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదని త్రాగునీటి సాగునీటి మరియు ఇతర రంగాలలో అభివృద్ధి చేసింది నేనేనని కేటీఆర్ కెసిఆర్ హరీష్ రావు ఇతర మంత్రుల సహకారంతో వినియోగ వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని ఆయన అన్నారు. దమ్ముంటే ఏ పనులు చేసావో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు నియోజకవర్గంలోని ప్రజలు చీకుడుతున్నారని కార్యకర్తలు అడ్డుకుంటున్నారని అది తెలిసి కూడా సిగ్గు ఎగ్గు లేకుండా నియోజకవర్గం లో తిరుగుతున్నాడని ఈసారి ఎన్నికలలో తప్పకుండా ప్రజలు ఓడించడానికి సిద్ధంగా ఉన్నారంటూ ఆయన అన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి మారపాక రవి, మండల పార్టీ అధ్యక్షులు గణేష్ ,మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, ఆకుల కుమార్ రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మునిగల రాజు, వీరన్న కుమార్ గౌడ్, బంగ్లా శ్రీనివాస్ గౌడ్, అశోక్ ,గుండా మల్లేశంలతోపాటు చిల్పూర్, ఘన్పూర్, రఘునాథపల్లి, లింగాల గణపురం, ధర్మసాగర్, వేలేరు మండలంకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు. సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో రెండు కొనుగోలు కేంద్రాలు



- ధాన్యం కొనుగోలు కోసం 25 వేల కోట్లు సమకూర్చాం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**లింగాలఘణపురం, అక్టోబర్ 16(మనం న్యూస్):** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రతి గ్రామంలో రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు బుధవారం మండలంలోని వనపర్తి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని దొడ్డు వడ్ల కొనుగోలు కోసం ఒకటి, సన్న వడ్ల కొనుగోలు కోసం మరొకటి ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఇబ్బందులు ఉండవన్నారు. దొడ్డు వడ్లకు క్వింటాలుకు 2300 రూపాయలు, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 2320 రూపాయలు అదనంగా సన్నబడ్లకు మాత్రమే క్వింటాలకు 500 ల రూపాయల బోనస్ కూడా చెల్లిస్తుందన్నారు.

### 25 వేల కోట్లు సమకూర్చాం....

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సన్న వడ్లకు500 ల రూపాయల బోనస్ అందిస్తామని హామీ ఇచ్చామని, రైతులు ధాన్యం విక్రయించిన రెండు మూడు రోజుల్లోనే వారి అకౌంట్లో డబ్బులు వేయడం జరుగుతుందన్నారు. అందుగ్గాను సివిల్ సప్లై కార్పొరేషన్ వారికి వివిధ బ్యాంకుల ద్వారా 25 వేల కోట్ల రూపాయలు సమకూర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు, డిఆర్డిఏ పిడి వసంత, ఏవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఆర్ ఐ కిషోర్,ఏపీఎం శంకరయ్య, జనగామ వ్యవసాయ శాఖ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నార

# కొలువుదీరిన నూతన ఉపాధ్యాయులు

- విద్యాశాఖ అధికారులకు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలకు జాయినింగ్ పత్రాలు
- నూతన ఉత్సాహంతో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

**జనగామ, అక్టోబర్ 16 (మనం బ్యూరో):**గత ఏడు సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్లు రాకపోవడంతో ఏదో ఒక ప్రైవేటు పాఠశాలల్లో గాని కంపెనీలలో గాని పనిచేస్తూ సేద తీరిన నిరుద్యోగులకు 2024 డీఎస్సీ లో ఉద్యోగం సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో జాయినింగ్ అవడంతో వాళ్ల సంతోషాలకు అవధులు లేకుండా పోయింది. దీంతో విద్యార్థులకు పాఠశాలల లో పనిచేసే ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందోత్సవాలు నిర్వహించుకునీ పాఠశాలలో కొలువుదీరారు. మంగళవారం రాత్రి వరకు నిర్వహించిన పాఠశాలల కేటాయింపులో నూతన ఉపాధ్యాయులు అందుకున్న నియామక పత్రాలను తమ తమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈనెల 21 వరకు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల సూచనల మేరకు ఐడి కార్డుకు సంబంధించి పత్రాలను అందజేయాలని కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు తెలిపారు.



### ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అవ్వడం ఆనందంగా ఉంది

2024 డిఎస్సిలో సెలెక్ట్ అయి ప్రభుత్వ పాఠశాలలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని బిఎడ్ డి.ఎడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నూతన ఉపాధ్యాయుడు రావుల రామ్మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి

**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16 (మనం న్యూస్):**నారదాసు ఐలయ్య మృతి పట్ల ఈ విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్‌పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమ కట్టమల్లు, గ్రామస్తులు, ముదిరాజ్ కుల పెద్దలు నీల వెంకటనర్సు,నారదాస్ కుమార్ పండుగ బద్రి, బోయిని ఎల్లయ్య, నారబోయిన మల్లేష్, సిద్దుల సుదర్శన్,బర్మా మల్లేష్, నర్రముల చెరాలు, సాయి రెడ్డి బాలరాజు, తాటికొండ సంపత్, చొక్కం శీను, బొల్లం నాగరాజ్, కాసర్ల తిరుమలేష్, శ్యామల నరేష్, మతుడి,కుల పెద్దలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ
- 61 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా 620 సైకిళ్ళు పంపిణీ





**నేలకొండపల్లి, అక్టోబర్ 16(మనం న్యూస్):** రాష్ట్రంలో పేదల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాసు ధ్యాన మందిరం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి నేలకొండపల్లి మండలం లబ్ధిదారులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. నేలకొండపల్లి మండలంలో 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద 34 లక్షల 3 వేల 944 రూపాయలను, 61 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మొత్తం 17 లక్షల 72 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.కుల వృత్తులైన గీత కార్మికులకు, మత్స్యకారులు, ఇతర కులాల వృత్తులను ప్రోత్సహించేందుకు, కుల వృత్తులు నమ్ముకున్న వారికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని అన్నారు. నిరుపేదలు వైద్యం కోసం ఇబ్బంది పడవద్దని రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచిందని అన్నారు. అక్టోబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం అవుతుందని, అసెంబ్లీ నియోజకవర్గానికి 4 వేల ఇండ్ల చొప్పున మంజూరు చేస్తామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 8 నుంచి 12వ తరగతి వరకు చదివే చిన్నారులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో 620 సైకిళ్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇంతకుముందు కూసుమంచి మండలంలో పంపిణీ చేశామన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ కాటమయ్య రక్షక కవచ కిట్లకు సంబంధించి పాలేరు అసెంబ్లీ నియోజక వర్గానికి 100 కిట్లు వచ్చాయని, దీనికి సంబంధించి ఎంపిక చేసిన గీత కార్మికులకు ఈ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, నేలకొండపల్లి మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.79 లక్షలతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం



- విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత
- పాల్వంచలో డయాలసిస్ యూనిట్ ప్రారంభించిన ఎంఎల్ఏ కూనంనేని

**పాల్వంచ, అక్టోబర్ 16( మనం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) లో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 10 బెడ్లతో కొత్తగూడెంలో ఉన్న రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్థిక ఇబ్బందులకు గురి అవడంతోపాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి పెద్దమొత్తంలో నష్టపోతున్నారనే అంశం తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే వైద్యశాఖ మంత్రి, అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు పంపి 40 లక్షల రూపాయలతో ఇక్కడ యూనిట్ ప్రారంభించామన్నారు. యూనిట్ ప్రారంభంతో ఈ ప్రాంత రోగుల బాధలు తీరుతాయని స్పష్టం చేశారు. రూ 79 లక్షలతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు కోసం ప్రతిపాదనను పంపగా..పరిపాలన అనుమతులు వచ్చాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విద్య, వైద్యంకు తన మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. వివిధ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సరైన సమయంలో వైద్యం అందించి, ప్రజల ప్రాణాలను కాపాడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, ఎంపిడిఓ విజయ్ భాస్కర్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, ఇన్చార్జి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుకృత, సీనియర్ వైద్యులు డాక్టర్ సూర్యదేవర రామమోహనరావు, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, వీ పద్మజ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావ్, శనగారపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, జకరయ్య, నరహరి నాగేశ్వరరావు, వైఎస్ గిరి, రెహమాన్, కరీం, లాల్ పాషా, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు పగిడిపల్లి మనోహర్, భట్టు మురళీ, దుర్గ మహేష్, రాము, శాంతవర్ధం, హాస్పటల్ సూపర్డెంట్ రాంప్రసాద్, ఆర్ ఎం ఓ సోమరాజు దొర, ఆరోగ్యశ్రీ అధికారులు, డయాలసిస్ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన

- మహిళా శిశు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 16 (మనం ప్రతినిధి):** లోప పోషణకు గురైన పిల్లలను సాధారణ స్థితికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రం నందు త్రాగునీటి వసతి, విద్యుత్, మరుగుదొడ్లు మొదలైన కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ చేపడుతున్న ఐసిడిఎస్ ఆక్టివిటీస్, చైల్డ్ ప్రొటెక్షన్, అడాప్షన్, చైల్డ్ హెల్ప్ లైన్ పై అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో మునగ, కరివేపాకు, ఉసిరి, చింత వెలగ మొక్కలు తప్పనిసరిగా నాటాలని ఆదేశించారు. ఈ మొక్కలు నాటి వినియోగించడం ద్వారా విటమిన్ ఏ,సి,డి, క్యాల్షియం పుష్కలంగా వస్తాయని దీని ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల వివరాలు, స్థలం వివరాలు అందజేయాలని సిపిడిఓలను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, ఐసిడిఎస్ కార్యాలయాల నిర్మాణాలకు త్వరలోనే స్థలం కేటాయిస్తామన్నారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన, బాలల భిక్షాటన, బాల్య వివాహాల నిర్మూలన కోసం డిసిపియు సమన్వయంగా పని చేసి జిల్లాను



బాలల స్నేహపూరిత జిల్లాగా మార్చాలని అన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో తమ పరిధిలో ఎంతమంది పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఉన్నారో వారి ఖచ్చితమైన వివరాలను నిర్దేశించిన పట్టిక ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. ఖచ్చితమైన వివరాలు నమోదు చేయడం ద్వారా వారి ఆరోగ్య స్థితికి అనుగుణంగా వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉందని కలెక్టర్ అన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనిన, సిడబ్ల్యుసి మెంబర్లు సబ్బతి సుమిత్రాదేవి, అంబేద్కర్ , సాదిక్ పాషా, ప్రాజెక్ట్ సీపీడీవోలు, డి సి పి యు యూనిట్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలి



- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత
- యువత క్రీడల్లో నైపుణ్యతకు సీఎం కప్ దోహదం
- మహబూబాబాద్ ఎంఎల్ఏ డాక్టర్ భూక్య మురళి నాయక్
- మహబూబాబాద్‌లో సీఎం కప్ టార్చ్ ర్యాలీ

**మహబూబాబాద్, అక్టోబర్ 16(మనం ప్రతినిధి):** గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ జిల్లా కేంద్రం చేరుకుంది. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యూ, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, స్వాగతం పలికి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎం కప్ 2024 పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి,నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్,కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా, కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, ములుగు భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారని, జిల్లాలో మహబూబాబాద్, నెల్లికుదురు, తొర్రూరు, నుండి జనగామకు వెళ్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ యువత క్రీడల్లో వారి సత్తాను చాటాలని అందుకు ముఖ్యమంత్రి కప్ మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం కప్ నోడల్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కన్నం మధు, జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్, గోకుల్, రతన్ కుమార్ బోస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్, జిల్లా అధికారులు కలెక్టరేట్లోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్, అక్టోబర్ 16(మనం న్యూస్):** నెహ్రూ యువ కేంద్ర వరంగల్(ఉమ్మడి జిల్లాలు), యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘం లోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకుని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో అక్టోబర్ 19వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. మరిన్ని వివరాల కోసం 0870- 29 58776 సంప్రదించాలని సూచించారు.

## భద్రాచలంలో ఘనంగా ప్రపంచ అనస్థీషియా డాక్టర్ల దినోత్సవ వేడుకలు



**భద్రాచలం అర్బన్, అక్టోబర్ 16( మనం న్యూస్):** ప్రపంచ అనస్థీషియా డాక్టర్ల దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్లో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో భద్రాచలం లో ఉన్నటువంటి అనస్థీషియా డాక్టర్లందరూ ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కోటిరెడ్డి చరవాణి లో మాట్లాడుతూ భద్రాచలం లోని అనస్థీషియా డాక్టర్లు ,భద్రాచలం లోని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు.డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ సర్జరీలు జరిగేటప్పుడు అనస్థీషియా డాక్టర్ల యొక్క ప్రముఖ్యత,వారి విలువైన సేవలు గురించి కొనియాడారు.డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ అనస్థీషియా రంగంలోని వైద్యులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లోని వారి వెలకట్టలేని పాత్ర గురించి గుర్తు చేశారు. డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ ఆంగ్ల అక్షరమాల లో ఏ మొదటి వరస లో ఎలా ఉంటుందో, ప్రపంచంలోని అనస్థీషియా వైద్యులు మొదటి వరసలో ఉండి మానవాళికి సేవలు అందిస్తున్నారు అని తెలిపారు.డాక్టర్ శివ రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోని డాక్టర్స్ అందరి యొక్క ఆయువుప్రామాణాలతో పోలిస్తే అనస్థీషియా వైద్యులు తొందరగా మృత్యువాత పడుతున్నా కానీ, మానవాళి క్షేమం కోసం తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పాటు పడుతున్న అనస్థీషియా వైద్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ భద్రాచలం లోని అనస్థీషియా వైద్యులు అందరికి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో అనస్థీషియా వైద్యులు అబ్దుల్ లతీఫ్ , నిఖిత, రమేష్ చంద్ర, లోకేష్, మల్లేష్, శివరామకృష్ణప్రసాద్ ,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ పాల్గున్నారు.

## ఫకీర్ సాహెబ్ ఆరో వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

**ఖమ్మం, అక్టోబర్ 16(మనం న్యూస్):** దూదేకుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ ఫకీర్ సాహెబ్ ఆరో వర్ధంతి సందర్భంగా మదర్ తెరిసా ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నూరు భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ భాష హాజరై మాట్లాడారు. స్వర్గీయ ఫకీర్ సాహెబ్ ఏ ఆశయాలకై సంఘాన్ని స్థాపించి పోరాడారో వారి ఆశయాలను సాధించుటకు ముందు పోతామని తెలియజేశారు.ఐక్యమత్యంగా ఉండి మనకు రావాల్సిన ప్రభుత్వ ఫలాలు దక్కించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రహీమ్, ఉపాధ్యక్షులు లాల్ జాన్ పాషా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానీ బేగం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ లాల్ సాహెబ్, జిల్లా అధ్యక్షులు రహీమ్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు పాషా, జిల్లా మహిళా అధ్యక్షురాలు సకినబి , జిల్లా నాయకులు సయ్యద్ హుస్సేన్ , జిల్లా సీనియర్ నాయకులు కార్పొరేటర్ సైదులు , జిల్లా నాయకులు హుస్సేన్ , మదర్ సాహెబ్ , సమీర్ తదితరులు పాల్గొన్నారు .

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి



**కూసుమంచి, అక్టోబర్ 16 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు, బుధవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ మీటింగ్ ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో మండల వ్యాప్తంగా 8 సెంటర్లు ఉండగా ,ఈ సంవత్సరం అదనంగా నాలుగు సెంటర్లు పెంచడం జరిగిందని, మొత్తం మండల వ్యాప్తంగా 12 సెంటర్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, ఐకెపి 5 ,పిఎసిఎస్ 4 , డీసీఎంఎస్ 3 శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అయినట్లు గా కొనుగోలు జరుగుతుందని తెలిపారు, వీటికి నిర్వహణ బాధ్యులుగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ,మండల ఇన్చార్జి తహసిల్దార్ కరుణశ్రీ, ఎంపీ ఓ రామచంద్రరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి, ఏపిఎం సత్య వర్ధన్, ఏఈఓ, పంచాయతీ సెక్రటరీ స్, పిఎసిఎస్ సీఈవోస్, ఐకెపి సీసీ తదితరులు బాధ్యులుగా ఉంటారని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

## అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

- రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, అక్టోబర్ 16(మనం బ్యూరో):** అభివృద్ధి పనులను నాణ్యతతో, అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఎస్సీ కాలనీలో ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాలువ నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా వేస్తున్న రెండు లైన్ల కాలువ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమార్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యస్‌బిఐటిలో ఘనంగా ఎంబిఏ, ఎంసిఏ ఓరియంటేషన్ ప్రోగ్రాం



**ఖమ్మం, అక్టోబర్ 16(మనం న్యూస్):** స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో ఎం.బి.ఏ., ఎం.సి.ఏ ఓరియంటేషన్ ప్రోగ్రాం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన, నైపుణ్యాభివృద్ధి గల విద్యతోనే సరైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, అందుకు తగ్గట్టు తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాలను వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎం.బి.ఏ. విద్య ద్వారా విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఉద్బోధించారు. ఈ సంవత్సరం పునం ప్రారంభించిన ఎం.సి.ఏ కోర్సులో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరటం సంతోషదాయకమని, వారికి సాఫ్ట్వేర్ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని, కోర్సు పూర్తయ్యేలోగా క్యాంపస్ ప్లేస్మెంట్స్ అందించి వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతున్నామన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డ్బా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎం.బి.ఏ., ఎం.సి.ఏ. కోర్సులను సంబంధించిన సీనియర్ అధ్యాపకులు ఉన్నారని ఉత్తమ ల్యాబ్ ఫెసిలిటీస్ అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకుని విద్యార్థులు తమ ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి, అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎవివి శివ ప్రసాద్, డాక్టర్ యన్ శ్రీనివాసరావు, డాక్టర్ జె రవీంద్రబాబు, హెచ్ డి లు డా పి రామృష్ణ డాక్టర్ మిత్ బింధా స్నామణి ధ్యాపలు విద్యార్థినీ విద్యార్థులు పాలొన్నారు.

## 13 డివిజన్ శ్రీనగర్ కాలనీలో సభ్యత్వ నమోదు



**ఖమ్మం, అక్టోబర్ 16(మనం న్యూస్):** శ్రీనగర్ కాలనీ 13వ డివిజన్ పోలింగ్ బూత్ నెంబర్ 170 లో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంపసాటి అంజన్న ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పట్ల అభిమానంతో ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు చేసుకోవటం హర్షణీయమన్నారు. ప్రజల్లో బిజెపి పట్ల రోజురోజుకూ నమ్మకం పెరగటంతో అపూర్వ స్పందన లభిస్తోందన్నారు.

# ఆ ఇద్దరిలో... ఎవరికి..?

- మార్కెట్ చైర్మన్ పదవిపై ఆరాటం
- ఆసక్తి చూపుతున్న దామన్న సన్నిహితులు
- ప్రభుత్వం అధికారికంగా ప్రకటించే అవకాశం
- పది మాసాలుగా ఎదురు చూస్తున్న ఆశవాహులు
- పలువురిని ఊరిస్తున్న పదవి

**సూర్యాపేట, అక్టోబర్ 16(మనం ప్రతినిధి) :** జిల్లా కేంద్రమైన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఏర్పాటు పై ఊహగానాలు జోరందుకున్నాయి ప్రధానంగా పేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సన్నిహితులు ఇద్దరు పరోక్షంగా బరిలో ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికార కోల్పోయి కాంగ్రెస్ పార్టీ నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు ఆయన విషయం తెలిసిందే దీంతో గత తొమ్మిది నెలల నుండి ఈ వ్యవ సాయ మార్కెట్ నూతన పాలకవర్గం ఏర్పాటు ఓకే అయితే చైర్మన్ పదవి పొందేందుకు అభ్యర్థి ఎంపిక కత్తి మీద సాము అన్న చందంగా మారినట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు పూర్తయిన నేటి వరకు,ఈ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం నియామకం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం ఇంకా నిర్ణయానికి రాలేకపోతుండటం ఇక్కడి మార్కెట్ కు ఎంతటి ప్రాధాన్యత చోటు చేసుకుందో ఇట్టే అర్థమవుతుంది ఈ మార్కెట్ చైర్మన్ పదవి చేపట్టేందుకు మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అనుగ్రహం ఉన్న వారికే లభించబోతుందనేది బహిరంగ రహస్యం,అయితే దామోదర్ రెడ్డి ఎవరికి తన మద్దతు ఇస్తారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారి సెగ్మెంట్ ప్రజల్లో చర్చనీయం అయింది. మార్కెట్




కమిటీ చైర్మన్ తామే కాబోతున్నట్లు కొందరు నాయకులు చెప్పుకుంటున్న మాజీ మంత్రి కరుణ లేనిదే అది అనుకూనంత సాధ్యం కాదనేది అందరికీ తెలిసిన విషయమే.. ఇది ఇలా ఉండగా మాజీ మంత్రి దామన్నకు గత మూడునర దశాబ్దరకాలంగా గెలుపు ఓటమి లెక్క చేయకుండా ఎన్ని ఒడి దుడుకుడు ఎదురైనా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అనునిత్యం పార్టీలో కొనసాగుతూ సహకారాన్ని అందిస్తున్న అనుచరులు పలువురు లేకపోలేదు.అలాంటి వారిలో ప్రధానంగా కనిపిస్తున్న పేర్లు రెండు వినిపిస్తున్నాయి. రాజకీయపరంగా మాజీ మంత్రి దామన్న వెంట తమ సహాయ సహకారాలు అందిస్తూ వెన్నంటే కొనసాగుతున్న నాయకుల్లో వేణారెడ్డి ఒకరు కాగా మరొకరు పోతు భాస్కర్ చెప్పవచ్చు. ఈ ఇద్దరు సన్నిహితుల్లో ఒకరికి పేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గిరి త్వరలోనే దక్కనున్నట్లు విశ్వాసనీయంగా తెలుస్తుంది అయితే ఆ పదవి ఎవరికి అనే సందేహాలే నియోజకవర్గంలోని హస్తం పార్టీ నాయకులు కార్యకర్తలో చర్చ కొనసాగు తుంది చైర్మన్ గిరి వేణరెడ్డికే దక్కున ఉన్నదని ఆయన ఆచరణ శిబిరం తమ సన్నిహితుల వద్ద చెబుతుంటే మరో కీలక నాయకుడు భాస్కర్‌కు చైర్మన్ పదవి కట్టబెట్టబోతున్నారని మరో వర్గం ప్రచారానికి తెర లేపింది ఏది ఏమైనాప్పటికీ పేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఎంపిక విషయంలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి కత్తి మీద సాము అనేది వాస్తవమని తన ముఖ్య అనుచరాగణం చెప్పకనే చెప్తుంది. తెలంగాణలో రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్లలో అత్యధికంగా ధాన్యం వచ్చే వ్యవసాయ మార్కెట్లలో సూర్యాపేట మార్కెట్ కమిటీకి ప్రత్యేక స్థానం ఉంది అనడంలో సందేహం లేదు రాష్ట్రంలోని అనేక వ్యవసాయ మార్కెట్లలో ధాన్యం మిర్చి పత్తి దిగుబళ్లే అమ్మకు వస్తుంటాయి కానీ ఇక్కడ మాత్రం చిరుధాన్యాలు సైతం విక్రయానికి వస్తుంటాయి దీంతో ఈ వ్యవసాయ మార్కెట్ పాలవర్గంలో అవకాశం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నారు గడిచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో అప్పటి నాయకులు ఈ మార్కె ట్ చైర్మన్ పదవి కోసం తీవ్ర పోటి పడి చైర్మన్ పదవి దక్కించుకోవలసి వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గిరి కోసం పార్టీ ముఖ్య నేతలు సైతం పోటీపడుతున్నారు. కానీ దామన్న శిష్యులుగా కొనసాగుతున్న వేణ రెడ్డి,పోతు భాస్కర్ మధ్యనే చైర్మన్ పదవి దోబూచులాడుతున్నట్లు విశ్వాసనీయం సమాచారం ఏది ఏమైనప్పటికీ తొందరలోనే పాలకవర్గం నియామకం జరగనున్న నేపథ్యంలో ఎవరిని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి లభిస్తుందో వేచి చూడాల్సిందే మరి..!

## రైతుల ఖాతాల్లోకే రుణమాఫీ డబ్బులు

మొదటి పేజీతరువాయి...

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గడచిన 5 సంవత్సరాలలో రైతుకు ఏ బ్యాంకులో ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నదని, క్యాబినెట్ నిర్ణయం ప్రకారం 22 లక్షల తెల్ల కార్డులు కలిగిన రైతులకు ఇది వరకే 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తూ వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి తెల్ల కార్డులు లేని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమచేస్తామని తెలిపారు. 2 లక్షల రూపాయల పైన రుణాలు ఉన్న రైతులకు కూడా రుణాలు మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటిస్తామని, ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దీంతోపాటు, పంట కాలానికి 7500 రూపాయలు రైతు భరోసా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతు భరోసా చేస్తామని వెల్లడించారు. అలాగే ఈ సంవత్సరం నుండే రైతు పంటల బీమాను సైతం అమలు చేస్తామని, రైతులు ఏ పంట వేసిన ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు పంట బీమా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా రైతులు ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పత్తిని సైతం అలాగే తేవాలని, ఈ సంవత్సరం తెలంగాణలో కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండి దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ తయారుకానుందని తెలిపారు. జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, అందుకే సన్న రకాలకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ వస్తుంది అని అన్నారు. ఆయిల్ ఫామ్ వల్ల మంచి లాభాలు, దిగుబడి ఉన్నందున రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 10 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేసారని, ప్రతి ఎకరాకు లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆయిల్ ఫామ్ ద్వారా ఆదాయం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల రైతులు ఆయిల్ పామ్ తోటలు వేయాలని ఆయన కోరారు. ఇంకా 70 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు వేసే అవకాశం ఉందని, 5 సంవత్సరాలలో తెలంగాణలో 10లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తున్నామని, తర్వాత నల్గొండలో ఫాక్టరీ కట్టిస్తామని వెల్లడించారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసేందుకు, రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. రైతు రుణ మాఫీలో భాగంగా ఇప్పటి వరకే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, నల్గొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని, రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24




గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ ఎల్‌బిసి వద్ద గతంలో బత్తాయి కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని ,సుమారు 50000 ఎకరాలలో బత్తాయి సాగు చేసారని తెలిపారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, లారీలు, హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంపీడీవో, ఏపిఎం, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ల ద్వారా ప్రతి కేంద్రానికి ఒక ఇన్చార్జి ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు.పత్తి కొనుగోలులో భాగంగా జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా, రెండు కేంద్రాలు పెండింగ్లో ఉన్నాయని, ఈ సంవత్సరం 3,52,000 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కి వస్తుందని అంచనా వేయడం జరిగిందని, బుధవారం నుండి జిల్లాలో పత్తి కొనుగోలును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోనిరమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, స్థానిక కౌన్సిలర్ అలివేలు, డిసిసిబి డైరెక్టర్ సైదులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్,మార్కెటింగ్ జిల్లా అధికారి ఛాయా దేవి, ఆర్డీవో శ్రీదేవి, డీఎస్పీ శివరాం రెడ్డి, నాగిళ్ళ మురళి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై సమీక్ష సమావేశం



**భువనగిరి, అక్టోబర్ 16 (మనం న్యూస్) :** ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ద్వారా వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. బుధవారం నాడు మిని మీటింగ్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఈనెల 29న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, అందుకు సంబంధించి మార్పులు, తొలగింపులు కోసం ఈ నెల 29 నుండి వచ్చే నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే డిసెంబరు 24 న మార్పులు తొలగింపులు, దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపులు కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దారు, ఆర్డిఓ కార్యాలయాలలో, ఓటరు నమోదు అధికారి కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఆన్లైన్ ద్వారా, అంతేకాకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. లెవెల్ అధికారికి అన్ని రాజకీయ పార్టీల వారు బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి తుది ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం గత సెప్టెంబర్ 20వ తేదీ నాటికి మొత్తం 13,391 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వీటిలో 8605 ఆమోదించబడ్డాయని, 2407 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, మిగిలిన 2377 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని, వారి వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి సమర్పించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య, బట్టుపల్లి అనురాధ, ఆబోతుల కిరణ్ కుమార్, రత్నపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంబి రికార్డులను వెంటనే పూర్తి చేయాలి

**భువనగిరి, అక్టోబర్ 16 (మనం న్యూస్) :** అమ్మ ఆదర్శ పాఠశాలల యమ్ బి రికార్డు నమోదు పనులు, భూముల లే అవుట్ క్రమబద్ధీకరణ, పై మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే సమీక్షా నిర్వహించారు.బుధవారం రోజు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద పూర్తి అయిన పనులకు సంబంధించిన యమ్ బి రికార్డులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూముల లే అవుట్ క్రమబద్ధీకరణ సర్వే ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా యల్ ఆర్ ఎస్ ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక ప్రణాళిక అధికారి శోభారాణి, వివిధ మండలాల మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పాలాభిషేకం



**నల్లగొండ,అక్టోబర్ 16 (మనం న్యూస్) :** సమగ్ర కులగణ కొరకు అనేక ఉద్యమాలు చక్రహరి రామరాజు నలగొండ జిల్లా అధ్యక్షులుబీసీ సంక్షేమ సంఘం జాజుల శ్రీనివాస్ గౌడ్ జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షతన చేపట్టి రాష్ట్ర హైకోర్ట్ కోర్ట్ లో కేసు వేసినారు హైకోర్ట్ తీర్పు ప్రకారం ప్రభుత్వం స్పందించి సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం అధికారింగా ప్రక్రియ ను రాష్ట్ర ప్రభుత్వం జి ఓ నంబర్ 18 విడుదల చేసిన సందర్భం గా రాష్ట్ర ఆదేశం మేరకు బుధవారం మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిభాయ్ పూలే విగ్రహాలకు పాలాభిషేకం చేయటం జరిగినది. ఈ కార్యక్రమములో నేలపట్ల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి బి సి సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు కాసోజు విశ్వనాదము గౌరవ అధ్యక్షులు కంది సూర్యనారాయణ, సీనియర్ ఉపాధ్యక్షులు కేశబోయిన శంకర్ ,ముదిరాజ్ ఉపాధ్యక్షులు చిక్కళ్ల రాములు, నకెరేకంటి కాషయ్య గౌడ్, గుండా కోటప్ప ,గంజి బిక్సమయ్య, నేత జెల్లా ఆదినారాయణ, ఉవజన అధ్యక్షులు చొల్లేటి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

### నూతనకల్ జడ్పీహెచ్ఎస్ పిటిగా నాగేందర్



**సూర్యాపేట, అక్టోబర్ 16 (మనం ప్రతినిధి) :** సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాల నూతన ఫిజికల్ డైరెక్టర్(స్కూల్ అసిస్టెంట్)గా చెరుకు నాగేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి ఫలితాల్లో ఫిజికల్ డైరెక్టర్ విభాగంలో టాపర్ గా నిలిచిన ఆయన బుదవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ బి.రాములు ఆధ్వర్యంలో ఆయన జాయిన్ అయ్యారు. జిల్లాలో ఉన్న ఏకైక పోస్టును సాధించుకున్న నాగేందర్ ని ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, అభినందించి,నూతనకల్ పాఠశాలకు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమలో టీపిటియు మండల అధ్యక్షులు బత్తుల ఉపేందర్, వివిధ సంఘాల నాయకులు ఇరుగు సోమయ్య,లింగారెడ్డి, సోంబాబు, శ్రీనివాస్,ఇరుగు యాదగిరి,అబ్రహాం, నాగయ్య,విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి స్థల వివాదంపై మాజీ మంత్రికి ఐదో వార్డ్ కౌన్సిలర్ ఫిర్యాదు



**నాగార్జునసాగర్,అక్టోబర్ 16(మనం న్యూస్) :** పైలాన్ కాలనీ బైపాస్ లో ఇంటి నిర్మాణం పై వచ్చిన వివాదం పరిష్కరించడానికి నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బైపాస్ విచ్చేసిన మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డికి ఐదవ వార్డ్ కౌన్సిలర్ రమేష్ జి ఫిర్యాదు చేశారు. వివరాల్లోనికి వెళ్తేనాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ ఏడో వార్డు బైపాస్ రోడ్డు కింది భాగంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూడవత్ లక్ష్మణ్ నాయక్ ఆయన ఇంటి ఆవరణంలో ఉన్న ఖాళీ స్థలంలో చిన్న ఇల్లు నిర్మాణం చేయుచుండగా నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ దండు శ్రీనివాస్ మరియు సూపర్వైజర్ శివకృష్ణ కాంగ్రెస్ నాయకుల చెప్పుడు మాటలు విని, కమిషనర్ దండు శ్రీనివాస్ శివకృష్ణ, మరి మున్సిపల్ సిబ్బంది సుమారు 25 మందితో లక్ష్మణ్ ఇంటిపై దాడి చేసి, కమిషనర్ గడ్డపారతో లక్ష్మణ్ ఇంటి గోడలను పగలగొట్టి అతని సిబ్బంది తోటి పూర్తిగా నేలమట్టం చేశారు, ఇట్టి విషయం తెలుసుకున్న నందికొండ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, ఐదో వార్డు కౌన్సిలర్ రమేష్ జి, మూడవత్ లక్ష్మణ్ ఇంటికి వెళ్లి కమిషనర్ ను మీరు చెప్పుడు మాటలు విని ముందస్తుగా ఇటువంటి సమాచారం గానీ నోటీసు గానీ ఇవ్వకుండా దౌర్జన్యంగా ఒక పేద గిరిజన వ్యక్తి ఇంటిని కూల్చడం అన్యాయం. అని అడుగగా నువ్వు ఎవరు నన్ను అడగడానికి అని, నువ్వు ఐదో వార్డ్ కౌన్సిలర్ వి నీకు ఇక్కడ పనేంటి.ని పని నువ్వు చేసుకో అని బెదిరించినాడు, నేను తెలంగాణ ఉద్యమకారుడును బి ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ను, నందికొండ మున్సిపాలిటీ 12 వార్డులలో ఎక్కడ అన్యాయం జరిగిన ప్రజల పక్షాన టిఆర్ఎస్ పార్టీ న్యాయం చేయడానికి ముందుంటుందని, ఇటువంటి దౌర్జన్యాలు ఎన్ని చేసినా సహించేది లేదని కమిషనర్ మీద చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా స్థానిక పోలీస్ స్టేషన్లో కమిషనర్ మీద ఫిర్యాదు చేయడం జరిగింది, మరియు నల్లగొండ జిల్లా కలెక్టర్ గారికి కూడా ఫిర్యాదు చేసినాము, ఇట్టి విషయాన్ని నల్లగొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి, మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి,మాజీఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ పై విషయాన్ని తెలియపరిచినాము. ఈ కార్యక్రమంలో,బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సభావత్ చంద్రమౌళి నాయక్ ,మూడవత్ లక్ష్మణ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎం మహాసభను జయప్రదం చేయాలి




**బీబీనగర్,అక్టోబర్ 16 (మనం న్యూస్) :** నవంబర్ 1వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలోని షాదిఖానలో నిర్వహించనున్న సిపిఎం మండల 8వ మహాసభలో సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం బీబీనగర్ మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో బీబీనగర్ మండల వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. ప్రధానంగా మూసీ జల కాలుష్యాన్ని అరికట్టాలని, ప్రత్యామ్నయంగా గోదావరి జలాలు అందించాలని అనేక పాదయాత్రలు పోరాటాలు నిర్వహించామని అన్నారు. మండలంలో ఉన్న పరిశ్రమలలో స్థానిక యువతి యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఎయిమ్స్ లో అన్ని రకాల వైద్యం అందించాలని పోరాడామని అన్నారు. ఇండ్లు ఇళ్ల స్థలాలు కావాలని, మిగులు భూములు పంపిణీ చేయాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఇల్లు లేని పేదలకు పంచాలని, పట్టణంలో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ నిర్మాణాన్ని ఆన్లైన్ విధానము చేపట్టాలని, రైతులు వ్యవసాయ కూలీలు కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించామని తెలియజేశారు. ఈ పోరాటాలన్నింటిని ఈ మండల మహాసభల సందర్భంగా సమీక్షించుకొని రానున్న మూడు సంవత్సరాల కాలంలో మండల సమగ్రాభివృద్ధి కోసం, మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం, భూమి, కూలీ, ఉపాధి కోసం, కార్మికులు, రైతులు, యువకుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కర్తవ్యాలను రూపొందించడానికి మహాసభలో చర్చించి కర్తవ్యాలను రూపొందిస్తామని నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, సయ్యద్ ఉమర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరం

**బీబీనగర్, అక్టోబర్16 (మనం న్యూస్) :** మండల పరిధిలోని గ్రామాల్లో గల మంచినీటి సహాయకులకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ (ఆర్డబ్ల్యూఎస్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ సామాగ్రి, సింగల్ ఫేస్, త్రి ఫేస్ మోటార్లు తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు బాలమణి, అరుణ, రవికిరణ్, స్వాతి, మజీద్, హరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శకం..

- ఫుట్‌బాల్ లెజండరీ ప్లేయర్స్‌కు వీడ్కోలు పలికిన జర్మనీ



ప్రపంచకప్ 2014 విజేతలైన థామస్ ముల్లర్, మాన్యువల్ న్యూయర్, మాజీ కెప్టెన్ ఇక్కే గుండోగన్, టోనీ క్రూస్ జాతీయ జట్టుకు తుది వీడ్కోలు పలికారు. జర్మనీ UEFA నేషన్స్ లీగ్ 4వ రౌండ్ మ్యాచ్కి ముందు నెదర్లాండ్స్తో అలయన్జ్ అరేనాలో ఈ జర్మన్ ఫుట్‌బాల్ దిగ్గజాల గౌరవార్థం ఒక ప్రత్యేక వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో దాదాపు 70,000 మంది అభిమానులు పాల్గని, తమ అభిమాన క్రీడాకారులకు ఘనమైన వీడ్కోలు తెలిపారు. అయితే, మైదానంలో టోని క్రూస్ లేకపోవడం గమనార్హం. ృఊఆ ఈ విషయాన్ని ముందే ప్రకటించిన సంగతి తెలిసిందే. 'క్రూస్ వ్యక్తిగతంగా మ్యూనిచ్లో ఉండటానికి ఇష్టపడ్డాడని, అయితే, అతను సోమవారం తన యూత్ అకాడమీలోని పిల్లలతో ట్రైనింగ్ సెషన్లో పాల్గొన్నాడు. దీంతో ఈ వేడుకకు హాజరుకాలేదు' అని తెలిపింది.

### అద్భుతమైన వారసత్వం..

న్యూయర్, గుండోగన్, ముల్లర్, క్రూస్ జాతీయ జట్టులో తమదైన ముద్ర వేశారు. న్యూయర్ 124 మ్యాచ్లతో అంతర్జాతీయ రికార్డ్ లిఖించాడు. గుండోగన్ 82 మ్యాచ్లో 19 గోల్స్, ముల్లర్ 131 మ్యాచ్లో 45 గోల్స్, క్రూస్ 114 మ్యాచ్లో 17 గోల్స్తో సత్తా చాటారు. ముల్లర్ 2009లో జాతీయ జట్టుకు అరంగేట్రం చేశాడు. 2010 ప్రపంచ కప్నకు ముందు న్యూయర్, క్రూస్లు అరంగేట్రం చేశారు. ఇక గుండోగన్ 2011లో ఎంట్రీ ఇచ్చాడు. క్రూస్ అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుంచి రిటైర్ అయినప్పటికీ, మిగిలిన ముగ్గురు క్లబ్ స్థాయిలో ఆడుతున్నారు. ZDFతో ముల్లర్ మాట్లాడుతూ జాతీయ జట్టుతో తన జ్ఞాప కాలను గుర్తుచేసుకున్నాడు. 'ఇది గొప్ప విజయం. తరువాతి తరం తలుపు తడుతోంది' అంటూ ముగించాడు.

### సన్మానం..

ఇదే వేడుకలో సుదీర్ఘకాలం సేవలందించిన ఐదురుగు సిబ్బందిని డీఎఫ్బీ గుర్తించింది. ఇందులో టీమ్ సైకాలజిస్ట్ హన్స్-డైటర్ హెర్మాన్, ఫిజియోథెరపిస్ట్ వోల్ఫ్యాంగ్ బంజ్లతో సహా ఈ సిబ్బందిని అధికారికంగా సత్కరించారు. వీరంతా జట్టు వైద్యుడితో పాటు గాయపడిన ఆటగాళ్లకు సహాయం చేయడానికి తరచుగా మైదానంలోకి వస్తుంటారు. తదుపరి యుగానికి స్వాగతం చెబుతూ.. జర్మన్ ఫుట్‌బాల్లో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని ముగించింది. తెరవెనుక అవిశ్రాంతంగా పనిచేసిన ఆటగాళ్లతోపాటు, సిబ్బందికి ఈ వేడుకను అంకితం చేసింది.

# కొత్త ఆటగాళ్లకు నో ఛాన్స్..

- కట్ చేస్తే.. టీమిండియా కెప్టెన్‌పై వేటుకు సిద్ధమైన బీసీసీఐ?



మహిళల టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. ఈ టోర్నీలో బలమైన పోటీదారుగా పేరుగాంచిన భారత మహిళల జట్టు.. నాకౌట్ దశకు కూడా చేరుకోలేక గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఇప్పుడు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తాజా నివేదికల ప్రకారం, ప్రధాన కోచ్ అమోల్ మజుందార్తో సమావేశం నిర్వహించేందుకు ప్లాన్ చేసిందంట. దీంతో బీసీసీఐ త్వరలో హర్మన్‌ప్రీత్ను కెప్టెన్సీ నుంచి తొలగించవచ్చు అని తెలుస్తోంది. దీంతో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా గత 2, 3 ఏళ్లలో జట్టులో ఎలాంటి ఎదుగుదల లేదని విమర్శించింది. కొత్త కెప్టెన్ని కూడా డిమాండ్ చేసింది.

### న్యూజిలాండ్ సిరీస్కు ముందే..

భారత మహిళల జట్టు అక్టోబర్ 24 నుంచి న్యూజిలాండ్తో వన్డే సిరీస్ ఆడాల్సి ఉంది. ఇండియన్ ఎక్స్ప్రెస్ కథనం ప్రకారం, దీనికి ముందు టీమిండియా హెడ్ కోచ్ అమోల్ మజుందార్తో బీసీసీఐ సమావేశం నిర్వహించవచ్చు. ఈ సమయంలో, హర్మన్‌ప్రీత్ భవిష్యత్తు నిర్ణయించనున్నారు. 2025 వన్డే ప్రపంచకప్నకు ముందు, ఆఇఇఐ ఇప్పుడు ఆమెను తొలగించి కొత్త కెప్టెన్ని తీసుకురావాలని కోరుతోంది. 2016లో జరిగిన టీ20 ప్రపంచకప్లో భారత మహిళల జట్టు సెమీ ఫైనల్కు చేరుకోలేక పోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత హర్మన్‌ప్రీత్ కౌర్కు టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఆమె కెప్టెన్సీలో టీమిండియా నాకౌట్ దశకు చేరుకుంది. 2020 ఎడిషన్లో ఫైనల్కు చేరుకుంది. అయితే, టోర్నీలో విజేతగా నిలవడంలో మాత్రం విజయం సాధించలేదు.

### హర్మన్‌ప్రీత్‌ను బీసీసీఐ ఎందుకు తొలగించాలనుకుంటోంది?

హర్మన్‌ప్రీత్ కౌర్ను కెప్టెన్సీ నుంచి తప్పించడం వెనుక కొన్ని కారణాలు బయటపడ్డాయి. జట్టు చాలా బలంగా ఉన్నప్పటికీ ఈసారి భారత జట్టు సెమీఫైనల్కు చేరుకోలేకపోవడమే అతిపెద్ద కారణం. అదే సమయంలో, టీ20 ప్రపంచకప్ను గెలవడానికి బలమైన పోటీదారుగా కూడా పరిగణించారు. అయితే, తొలుత న్యూజిలాండ్ చేతిలో ఓడి ఆ తర్వాత ఆస్ట్రేలియా చేతిలో ఓడి సెమీ ఫైనల్ కల చెదిరిపోయింది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఫిట్నెస్, ఫీల్డింగ్ కూడా పెద్ద సమస్యగా మారింది. టీ20 ప్రపంచకప్లో ఆస్ట్రేలియాపై 3 కీలక క్యాచ్లను వదిలేసింది.

### మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా జట్టు ఫిట్‌నెస్‌పై ప్రశ్నలు..

11 మందిలో కేవలం ఇద్దరు ఫిట్మెంట్ ప్లేయర్ల ఆధారంగా పెద్ద టోర్నీలు గెలవలేమని చెప్పుకొచ్చింది. ఆమె ప్రకారం, జెమిమా రోడ్రిగ్స్, రాధా యాదవ్ మినహా ఇతర ఆటగాళ్లు మైదానంలో అంత చురుకుగా లేరు. హర్మన్‌ప్రీత్ హయాంలో కొత్త ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వకపోవడంపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత కొన్నేళ్లుగా జట్టులో ఎలాంటి ఎదుగుదల లేదని మిథాలీ పేర్కొంది. పాత ఆటగాళ్లు మాత్రమే నిరంతరం కనిపిస్తున్నారు. ప్రతి పెద్ద టోర్నీ తర్వాత కొత్త ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడం వల్లే తాము మరింత రాణిస్తుంటారని, పురుషుల జట్టును ఇందుకు ఉదాహరణగా మిథాలీ పేర్కొంది. హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలో కొత్త ఆటగాళ్లు సన్నద్ధం కాలేకపోయారు. అదే సమయంలో, పెద్ద టోర్నమెంట్లకు ముందు టీమ్ మేనేజ్మెంట్ ప్లానింగ్ కూడా బాగా లేదు. యూఏఈలో జరుగుతున్న టీ20 ప్రపంచకప్నకు ఆసియా కప్ సన్నద్ధతకు పెద్ద అవకాశంగా మారింది. కానీ, అవకాశాలన చేజార్చుకుంది.

## కివీస్‌తో తొలి టెస్టు.. రెండు సెషన్లు వర్షార్పణం..



బెంగుళూరు: బెంగుళూరులో వర్షం కురుస్తోంది. దీంతో కివీస్, భారత్ మధ్య ప్రారంభం కావాల్సిన టెస్టు మ్యాచ్ ఆలస్యం అవుతోంది. ఇప్పటికే తొలి రెండు సెషన్లు ముగిశాయి. చిన్నస్వామి స్టేడియంలో ఇంకా కొన్ని కవర్స్ అలాగే ఉన్నాయి. బెంగుళూరులో ఉదయం నుంచి అడపాదడపా జల్లు కురుస్తోంది. టీ టైం కూడా పూర్తి కావడంతో.. ఇవాళ ఆట జరిగేది అనుమానంగా ఉన్నది. మరో వైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్.. ఇండోర్ ప్రాక్టీస్ చేశారు. టీ బ్రేక్ తర్వాత .. పిచ్ను పరిశీలించిన అంపైర్లు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల బంగ్లాదేశ్తో జరిగిన రెండు మ్యాచ్ల సిరీస్ ను కైవసం చేసుకున్న రోహిత్ సేన.. న్యూజిలాండ్‌పైనా అదే దూకుడును ప్రదర్శించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. గత కొన్నాళ్ల ప్రదర్శన ఆధారంగా చూసినా ప్రస్తుత ఫామ్ పరంగా చూసుకున్నా.. ఈ సిరీస్లో టీమ్ ఇండియానే తిరుగులేని ఫేవరేట్గా ఉంది. శుభ్మన్ గిల్, యశస్వీ జైస్వాల్ ఫామ్లో ఉండటం.. టెస్టులలో పునరాగమనం తర్వాత వికెట్ కీపర్ రిషభ్ పంత్ దూకుడు.. స్పిన్ ఆల్రౌండర్లు అశ్విన్, జడేజా ఆల్రౌండ్ షో.. బుమ్రా నేతృత్వంలోని పేస్ బలగం.. ఇలా అన్ని విభాగాల్లోనూ భారత్ దుర్భేద్యంగా ఉంది. కానీ కివీస్ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. గత ఐదు టెస్టులలో ఆ జట్టు 4 మ్యాచ్లలో ఓడటం.. ప్రధాన బ్యాటర్లంతా ఫామ్లేమితో సతమతమవుతుండగా బౌలర్ల ప్రదర్శన అంతంతమాత్రంగానే ఉన్న నేపథ్యంలో ఆ జట్టు భారత్ను ఎలా అడ్డుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. న్యూజిలాండ్తో సిరీస్ను 3-0తో క్లీన్స్వీప్ చేస్తే ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఫలితంతో సంబంధం లేకుండా భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తును ఖాయం చేసుకునే అవకాశముంది.

## ఐసీసీ ఆల్‌టైమ్ టెస్ట్ ర్యాంకింగ్స్.. టాప్-20లోకి జో రూట్

ఇంగ్లండ్ క్రికెటర్ జో రూట్ మరో ఘనత సాధించాడు. ఐసీసీ ఆల్టైమ్ టెస్ట్ ర్యాంకింగ్స్లో టాప్-20 చోటు దక్కించుకున్నాడు. 932 పాయింట్లతో ఆల్ టైమ్ టెస్ట్ ర్యాంకింగ్స్లో 17వ స్థానాన్ని చేరుకున్నాడు. పాక్తో జరిగిన తొలి టెస్ట్లో తొలి టెస్ట్లో ఇంగ్లండ్ భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్లో జో రూట్ సత్తాచాటాడు. ఈ మ్యాచ్లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన జోరూట్.. తొలి డబుల్ సెంచరీని బాదాడు. ప్పా 262 పరుగులు సాధించి తన ర్యాంకును మెరుగుపరుచుకున్నాడు.



ఇంతకు ముందు ఆల్టైమ్ టెస్టింగ్ ర్యాకింగ్స్లో ఆస్ట్రేలియా లెజెండరీ ఆటగాడు డాన్ బ్రాడ్‌మ్యాన్ 961 పాయింట్లతో టాప్-1లో ఉన్నాడు. ఆ తర్వాత స్టీవ్ స్మిత్, లెన్ హాటన్, రికీ పాంటింగ్, జాక్ హబ్స్, పీటర్ మే చోటు దక్కించుకున్నారు. ఇక వారి సరసన జో రూట్ స్థానం సంపాదించాడు. ఇక టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ సైతం ఈ క్లబ్లో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ ఈ క్లబ్లో 937 పాయింట్లతో 12వ స్థానంలో ఉన్నాడు. ఇదిలా ఉండగా.. ఐసీసీ తాజా టెస్ట్ ర్యాంకింగ్స్లో జో రూట్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. పాక్తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్లో అజేయమైన డబుల్ సెంచరీని సాధించాడు. ముల్తాన్ టెస్ట్లో 375 బంతులను ఎదుర్కొన్న రూట్.. 17 ఫోర్ల సహాయంతో 262 పరుగులు చేశాడు.

# అప్పటి నుంచే రేసు కారు జోలికిపోవడం లేదు



అక్కినేని నాగార్జున నట వారసుడు అక్కినేని నాగచైతన్య ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో క్రేజీ కథానాయకుల్లో ఒకరు. ప్రస్తుతం ఆయన చందు మొండేటి దర్శకత్వంలో తండేల్ చిత్రంలో నటిస్తున్నాడు. సాయి పల్లవి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని గీతా ఆరట్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో వుంది. కాగా నాగచైతన్య షూటింగ్స్ లేనప్పుడు ఇంతకు ముందు కార్ బైక్ రేసింగ్స్లో పాల్గొనేవాడు. ముఖ్యంగా రేస్ కారులను డ్రైవ్ చేయడం అంటే చైతన్యకు మహా ఇష్టం. అయితే గత కొంతకాలం నుండి ఆయన రేసు కారు జోలికి పోవడం లేదట. ఇటీవల నాగచైతన్య ఓ ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని తెలియజేశాడు. నాకు చిన్నతనం నుంచి రేసింగ్ అంటే చాలా ఇష్టం. కొత్త రకం బైక్ ఏది కనిపించినా వెంటనే డ్రైవ్ చేయాల్సిందే. సినిమాల్లోకి నా ఎంట్రీ ముందు అంటే జోష్ సినిమా కంటే ముందు ఒక స్పోర్ట్స్ కారు తెప్పించాను. ఏ మాత్రం విరామం దొరికినా ఆ కారుపై షికార్లు కొట్టేవాడ్ని. అయితే సినిమాలతో బిజీగా మారిన తరువాత స్లోగా ఆ అలవాటు తగ్గించుకోవాలనుకున్నాను. ఎందుకుంటే రేసు కారు అంటే ఎంతటి స్పీడుతో వెళ్లాల్సి వస్తుందో అందరికి తెలిసిన విషయమే. అంత వేగంతో ట్రావెల్ చేయడం మంచిది కాదు అని నా స్నేహితులు, శ్రేయోభిలాషులు చెప్పడంతో దీనితో పాటు నాపై ఇంతమంది నిర్మాతలు ఇన్వెస్ట్ చేసి సినిమాలు తీస్తున్నారు. నేను ఏ మాత్రం ఏమరుపాటుగా వున్న షూటింగ్లకు అంతరాయం జరగడంతో పాటు ఆ పొరపాటు నా వ్యక్తిగత జీవితంపై కూడా పడుతుంది. నిర్మాతలకు కూడా నష్టం వాటిల్లుతుంది. అందుకే రేసు కారు అనే ఆలోచన ఇప్పుడు నాలో రావడం లేదు. ఎప్పుడన్నా ఒకసారి చేసినా.. చాలా జాగ్రత్తగా లిమిట్ స్పీడుతో తగు జాగ్రత్తలు తీసుకోని చేయాలని నిర్ణయించుకున్నా' అని తెలియజేశారు.


# నాని చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ.?



దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల - నాని కాంబోలో మరో సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. దసరా పండుగను పురస్కరించుకుని ఈ సినిమా లాంచ్ అవ్వగా.. ఈ సినిమా దసరా సినిమాను మించే స్థాయిలో ఉంటుందని కథ కథానాల్లో ఊహించని ట్విస్టు ఉంటాయని నాని తెలిపారు. అయితే ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ మూవీలో హీరోయిన్గా 'స్త్రీ 2'తో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రద్ధా కపూర్ నటించ బోతున్నట్లు బాలీవుడ్తో పాటు టాలీవుడ్ మీడియాలో వార్తలు వైరలవుతున్నాయి. అయితే దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై 'దసరా' నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు.

# హెబ్బా పటేల్ అందాల రచ్చ.!

కుమారి 21 ఎఫ్ తో ఓవర్ నైట్‌లో స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది అందాల భామ హెబ్బా పటేల్. సుకుమార్ రైటింగ్స్ పై తెరకెక్కిన ఈ తో మంచి విజయాన్ని అందుకుంది ఈ అమ్మడు. ఈ సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది ఈ వయ్యారి. కుమారి 21 ఎఫ్ తర్వాత చాలా మంది కుర్రాళ్ళు హెబ్బా పటేల్ కోసం గూగుల్ ను గాలించారు. కుమారి 21 ఎఫ్ తో ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది అందాల భామ హెబ్బా పటేల్. సుకుమార్ రైటింగ్స్‌పై తెరకెక్కిన ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ అమ్మడు. అంతలా క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ తర్వాత వరుసగా ఆఫర్స్ క్యూ కట్టాయి ఈ చిన్నదానికి. కానీ కుమారి 21 ఎఫ్ లాంటి హిట్ మాత్రం అందుకోలేకపోయింది. ఆతర్వాత మెల్లగా ఆఫర్స్ తగ్గుతూ వచ్చాయి ఈ అమ్మడికి. దాంతో సెకండ్ హీరోయిన్‌గా కూడా చేసింది. అయినా పెద్దగా గుర్తింపు రాలేదు. చివరకు స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాతో ఎక్కువగా అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఈ క్రమంలోనే కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ వయ్యారి.



# పూజా కార్యక్రమాలతో అఖండ 2 ప్రారంభం..

బాలకృష్ణ- బోయపాటి కాంబినేషన్‌లో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' భారీ విజయాన్ని అందుకున్నాయి. ముఖ్యంగా లెజెండ్ బాలకృష్ణ కెరీర్ లోనే భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో బాలయ్య సరసన ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా నటించింది. బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్లో నాలుగో మొదలైంది. దీనికి అఖండ 2 తాండవం అనే టైటిల్ ఖరారు చేసారు మేకర్స్. పూజా కార్యక్రమాలతో ఈ ఘనంగా మొదలైంది. అఖండ తాండవం కు బాలయ్య పెద్ద కూతురు బ్రాహ్మణి ముహూర్తపు షాట్కు క్లాప్ కొట్టగా.. చిన్న కూతురు తేజస్విని కెమెరా స్విచ్ ఆన్ చేసారు. అఖండ 2 కు తేజస్విని కూడా ఓ నిర్మాతగా ఉన్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ ను 14 రీల్స్తో కలిసి నిర్మిస్తున్నారు నందమూరి తేజస్విని. మొదటి భాగంలో లాగే ఈ లో బాలయ్య మరోసారి ద్విపాత్రాభినయం చేయబోతున్నారు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడలోనూ విడుదల కానుంది అఖండ 2 తాండవం. కాగా 2021లో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'అఖండ' బాలకృష్ణ కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్గా నిలిచింది. దీంతో సీక్వెల్ పై అంచనాలు మరింత పెరిగాయి.



Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, **EDITOR: VUPPARI RAMESH KUMAR**. RNI Reg No.TELTEL/2016/72952.